జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్గొండ

సూర్యపేట - యాదాద్రి భువనగిరి

గురువారం 03 సెప్టెంబర్ 2026 పేజీలు:24






## వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం...గెల్లి రవి

**హుజూర్ నగర్,సెప్టెంబర్ 2:(ప్రజా జ్యోతి)**

వైయస్సార్ సేవలు చిరస్మరణీయం అని హుజూర్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గెల్లి రవి అన్నారు. బుధవారంహుజూర్నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

వివరాలు 2లో

# వంద రోజుల్లో స్వర్గం అన్నారు..



## వెయ్యి రోజుల్లో నరకం చూపించారు



- కాంగ్రెస్ 1000 రోజుల వైఫల్యాలపై తుంగతుర్తిలో గులాబీ దండు భారీ ర్యాలీ
- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ ఆధ్వర్యంలో 420 మీటర్ల ఫ్లెక్సీతో వినూత్న నిరసన
- మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చారంటూ సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే ధ్వజం

**తుంగతుర్తి, సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి):**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 100 రోజుల్లో స్వర్గం చూపిస్తామని చెప్పి 420 హామీలతో అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులుగా తెలంగాణ ప్రజానీకానికి నరకం చూపిస్తున్నారని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయిన సందర్భంగా ఆ పార్టీ పాలనలో ప్రజలకు ఒరిగిందేమిటని ప్రశ్నిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం తుంగతుర్తి లో భారీ ర్యాలీ నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ నాయకత్వంలో చేపట్టిన ఈ ర్యాలీకి నియోజకవర్గంలోని బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు, వాటి అమలులో వైఫల్యాలను ఎత్తిచూపుతూ రూపొందించిన 420 మీటర్ల భారీ ఫ్లెక్సీని ప్రదర్శిస్తూ నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా ముందుకు సాగారు. ర్యాలీకి అడుగడుగునా ప్రజలు, గులాబీ శ్రేణులు మద్దతు పలుకుతూ హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బీఆర్ఎస్ కార్యకర్తలు తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గాదరి కిషోర్ కుమార్ మాట్లాడుతూ...420 అబద్ధపు హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. అబద్ధానికి అంగీ లాగు తొడిగితే సీఎం రేవంత్ రెడ్డి అవుతారని ఘాటైన వ్యాఖ్యలు చేశారు. తుంగతుర్తి నియోజకవర్గంలో అరాచక పాలన కొనసాగుతోందని ఆరోపించారు.

మిగతా 2 లో



# వంద రోజుల్లో స్వర్గం అన్నారు.. వెయ్యి రోజుల్లో నరకం చూపించారు

మొదటిపేజీ తరువాయి

### రైతులను పట్టించుకుని కాంగ్రెస్ ప్రభుత్వం

రైతుల సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. సన్న ధాన్యానికి బోనస్, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి వంటి పథకాల విషయంలో ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. రాష్ట్ర రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.

### కృష్ణా జలాలపై నోరు మెదపడం లేదు

కృష్ణా జలాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలను కాపాడటంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విఫలమయ్యారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. పొరుగు రాష్ట్రానికి నీటి తరలింపుపై ప్రశ్నించకుండా సీఎం మౌనం వహిస్తున్నారని విమర్శించారు.

### కేసీఆర్ ను తిట్టడమే పనిగా పెట్టుకున్నారు

పొద్దున లేస్తే తెలంగాణ జాతిపిత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను విమర్శించడమే సీఎం రేవంత్ రెడ్డి పనిగా మారిందని ఎద్దేవా చేశారు. పొద్దున లేస్తే కేసీఆర్ జపం చేయడం కంటే అయ్యప్ప, ఆంజనేయస్వామి మాల లాగా కెసిఆర్ మాల వేసుకొని జపం చేయాలని అన్నారు. ఇప్పటికైనా ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని సూచించారు. రాష్ట్ర ప్రజలపై భారం మోపుతూ ప్రభుత్వం దోపిడీకి పాల్పడుతోందని తీవ్ర ఆరోపణలు చేశారు.

### హైడ్రా పేరుతో పేదల ఇళ్ల కూల్చివేత

హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూల్చివేస్తున్నారని మండిపడ్డారు. పేదల సంక్షేమం కోసం పనిచేస్తామని చెప్పిన ప్రభుత్వం వారి ఇళ్లనే కూల్చివేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి అన్న తమ్ముళ్లు ఏ పదవిలో కొనసాగుతున్నారని వారికి వారి కుటుంబానికి సెక్యూరిటీ కల్పిస్తున్నారని ప్రశ్నించారు.

### తుంగతుర్తి కి సాగునీరు తెచ్చింది బీఆర్ఎస్

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తుంగతుర్తి నియోజకవర్గానికి గోదావరి జలాలను తీసుకువచ్చి వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ అన్నారు. అప్పట్లో సుమారు 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి నుంచి 1.20 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు.

### బిఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు చేస్తే సహించేది లేదు

తాను ఎమ్మెల్యేగా పది సంవత్సరాల కాలంలో రూ.10 లక్షల ఇసుక మాఫియా చేసినట్లు రుజువు చేస్తే శాశ్వతంగా రాజకీయాలను తప్పుకుండా అని సవాల్ విసిరారు. నియోజకవర్గంలో కార్యకర్తలపై దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. నేను ఉస్మానియా యూనివర్సిటీ నుండి వచ్చిన ఉద్యమ బిడ్డను నేను అనుకుంటే ఈ ప్రాంతంలో కాంగ్రెస్ నాయకులు తిరిగేవారని అన్నారు.

### ప్రజల కోసం పనిచేసి రుణం తీర్చుకోవాలి

కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తయిన సందర్భంగా సంబరాలు చేసుకోవడం ఏమి సాధించారని ప్రశ్నించారు. ఢిల్లీకి మోకరిల్లడం కాకుండా తెలంగాణ ప్రజల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి కృషి చేయాలని సూచించారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజానీకం కోసం పనిచేసి నీ కుర్చీని కాపాడుకుంటూ ప్రజలు తనపై ఉంచిన నమ్మకానికి న్యాయం చేయాలని కిషోర్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ ర్యాలీలో జెడ్పి మాజీ వైస్ చైర్మన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు, రాష్ట్ర నాయకులు నెవురి ధర్మేందర్, గుజ్జ యుగంధర్ రావు, రెడ్డి,తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి,మాజీ ఎంపీపీలు, గుండ గాని కవిత రాములు గౌడ్, స్నేహ లతారెడ్డి, తుంగతుర్తి మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకుల గుండగాని రాములు గౌడ్,మాజీ మున్సిపల్ చైర్మన్లు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు, మాజీ సింగిల్ విండో చైర్మన్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, ప్రస్తుత సర్పంచులు,బీఆర్ఎస్ రాష్ట్ర, జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, యువజన, మహిళా విభాగాల నాయకులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం...గెల్లి రవి



మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ పేదలు, రైతుల సంక్షేమం కోసం వైఎస్సార్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ప్రజా సంక్షేమానికి ఆయన అందించిన సేవలు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశాయని పేర్కొన్నారు. వైఎస్సార్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చింతపల్లిలో సర్పంచుల ఫోరంపై ఉత్కంఠ?




**చింతపల్లి ఆగస్టు 30(ప్రజాజ్యోతి)**

చింతపల్లి మండలంలోని సర్పంచుల ఫోరం అధ్యక్షతపై ఉత్కంఠ నెలకొంది.గ్రామాల అభివృద్ధి కోసం తమ పంచాయతీలో ప్రజల మెప్పుకోసం చేయని ప్రయత్నాలు లేకపోలేదుఇందులో సగానికి పైగా హైదరాబాద్ లో స్థిరపడి ఉన్నారు.గ్రామాలకు అరకొర నిధులు రావడంతో అభివృద్ధి మాట దేవుడేరాగా ప్రతి నెల వచ్చే కర్చులకే సరిపోవడం లేదని గ్రామాలవైపు రావడానికె మొఖం చాటేస్తున్నారు,మండలంలో ఉన్న 36 గ్రామపంచాయతీలో 23 గ్రామపంచాయతీల్లో కాంగ్రెస్ సర్పంచులు,11 మంది బిఆర్ఎస్ సర్పంచులు కాగా గొడుకొండ్ల నుండి వెంకటయ్య,కుర్మపల్లి నుండి కట్ట మహేష్ ఇండిపెండెంట్ అభ్యర్థులుగాగా పోటీ చేసి సర్పంచులుగా గెలుపొందిన విషయం తెలిసిందే.ఇక గ్రామపంచాయతీల్లో ఎదుర్కొంటున్న సమస్యలను,సర్పంచులు ఎదురుచూస్తున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలి అంటే సర్పంచులు ఉక్కుమ్మడిగా ఉంటేనే సాధ్యం అవుతుంది.ఎవరి వ్యక్తిగతంగా వాళ్ళు కాకుండా సర్పంచులు అందరు ఒకే వేదికపైకి వచ్చి తమ డిమాండ్లను ప్రభుత్వ ముందు పెట్టడానికి ఫోరమ్ కీలకపాత్ర పోషిస్తుంది.ముక్యంగా గ్రామాల అభివృద్ధి కోసం,ప్రభుత్వంతో సమన్వయం చేసుకొని నిధులు సేకరణ కోసం మంత్రులతో నాయకత్వం వహించే నాయకున్నీ అధ్యక్షుడిగా ఎన్నుకోవడంతో ప్రతి గ్రామపంచాయతీకి నిధులు సమకూర్చడానికి వీలుగా ఉంటుంది.ఉత్తమ పరిపాలన కోసం సర్పంచుల మధ్య విబేధాలు లేకుండా స్నేహపూర్వకంగా వారి అనుభవాలను,ఆలోచనలను పంచుకోవడంతో గ్రామాల అభివృద్ధికు సులువుగా మార్గం కనిపిస్తుంది.ఇక అధ్యక్ష పదవికోసం ప్రధాన పార్టీలైన కాంగ్రెస్,బిఆర్ఎస్ మధ్యనే గట్టిపోటీ ఉండే అవకాశం కనిపిస్తోంది.అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీవైపే అధ్యక్ష పదవికి అవకాశం ఎక్కువగా ఉంటుంది.సర్పంచుల ఫోరమ్ అధ్యక్ష పదవీ కోసం కాంగ్రెస్ నుండి ఇద్దరు,బిఆర్ఎస్ పార్టీ నుండి ఇద్దరు,ఇండిపెండెంట్ గా ఒకరు పోటీలో ఉండే అవకాశం ఉంది.గ్రామాల అభివృద్ధికి,నిధులు సేకరణ జరగాలి అంటే గ్రామ,సర్పంచుల సమస్యలపై ప్రశ్నించే తత్వం, సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెల్లే నాయకత్వం ఉండాలి.

# దివంగత నేతకు ఘననివాళులు

**మునగాల సెప్టెంబర్02 (ప్రజాజ్యోతి):**

మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు ఆరోపించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగించి పేదలు మరియు రైతుల అభ్యున్నతికి విశేష కృషి చేసి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న ఆయన నాయకత్వాన్ని స్మరించుకున్నారు. ఆరోగ్యశ్రీ, నీరు పేదలకు ఇందిరమ్మ ఇళ్ల లాంటి పథకాలు అమలు చేసి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని నిత్యం ప్రజా సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎప్పటికీ మరిచిపోలేరని వారు అన్నారు. నిత్యం ప్రజా సంక్షేమం కోసం పాటుపడిన డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి గారి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాలని మండల కేంద్రంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఆయన చిత్రపటానికి, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.









# వెయ్యి రోజుల ప్రజాపాలన చూసి బీఆర్ఎస్ కు భయం పట్టుకుంది

## - ఎమ్మెల్యే సామెల్



- దోపిడీల చరిత్ర మీది.. అభివృద్ధి చరిత్ర మాది- నాడు ఇసుక దందాలు చేసి.. ఇప్పుడు ప్రజాపాలనపై విమర్శలా?
- రైతు సంక్షేమానికి ప్రాధాన్యం- బిఆర్ఎస్ ఎందుకు ధర్నా చేస్తుందో చెప్పాలి?
- రైతులకు బేడీలు వేసినందుకు..? ప్రభుత్వ ఖజానాను కొల్లగొట్టినందుకా..?
- రెండున్నర ఏళ్లలో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లిన చరిత్ర మాది...
- ఇసుక దందా... అడ్డువచ్చిన మహిళలపై దాడులు చేసిన చరిత్ర ఆ మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యేది

**తుంగతుర్తి, సెప్టెంబర్ 2,(ప్రజా జ్యోతి):**

రాష్ట్రంలో ప్రజల ఆశీర్వాదంతో ప్రజాపాలన 1000 రోజులు పూర్తి చేసుకుందని ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. బుధవారం తిరుమలగిరిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వెయ్యి రోజుల ప్రజాపాలన పూర్తయిన సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ వెయ్యి రోజుల పండుగలో విద్యా, వైద్య రంగాలకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని. రైతులు, మహిళలు, వ్యవసాయ కూలీలు, బలహీనవర్గాల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తోందని చెప్పారు. బిఆర్ఎస్ పార్టీ ఎందుకు ధర్నాలు చేస్తుందో చెప్పాలన్నారు. రైతులకు బీడీలు వేసినందుకా..? ప్రభుత్వ ఖజానాలను కొల్లగొట్టినందుకు..? చెప్పాలన్నారు. హరీష్ రావు చేసిన దందాలు,కేటీఆర్ ఐటీ దందా గురించి ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. గత ఎన్నికలకు ముందు అడ్డగూడూరు మండలం నుండి లక్ష్మీదేవికాల్వ వరకు నాలుగు కిలోమీటర్లు వాగులో రోడ్డు వేసి ఇసుకను దోచుకున్న నీవు కాదా అని మాజీ ఎమ్మెల్యేను ప్రశ్నించారు. టిఆర్ఎస్ పీడన పోయి ప్రజాపాలన ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని అన్నారు. నేను గత ప్రభుత్వంలో గిడ్డంగుల సంస్థ చైర్మన్ గా ఉన్న కాలంలో ఈ ప్రాంతానికి రైతుల అవసరాల రిత్యా గోడౌన్లు తీసుకొచ్చాన్నారు. పదేళ్లలో అనేక దోపిడీలు, దౌర్జన్యాలు చేసిన చరిత్ర నీది అని మాజీ ఎమ్మెల్యే కిషోర్ ను విమర్శించారు. తొమ్మిదిన్నర ఏళ్ళు ఎమ్మెల్యేగా ఉండి చేయను పని నేను రెండున్నర ఏళ్లలో తిరుమలగిరిలో జూనియర్ కాలేజీ తీసుకువచ్చానని తెలిపారు. ఈ ప్రాంతంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తెలంగాణ పబ్లిక్ పాఠశాలలుగా మార్చడానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో అనేక సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు వెళుతున్నానని తెలిపారు. రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యమిచ్చి రూ.2లక్షల వరకు పంట రుణాల మాఫీ ద్వారా దాదాపు 25.35లక్షల మంది రైతులకు రుణ విముక్తి కలిగిస్తూ రూ.20వేల కోట్లకు పైగా నిధులు విడుదల చేసిందన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసిన చరిత్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ తో పాటు బీసీ కులగణన చేపట్టి, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించామని.. ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశామని తెలిపారు. ప్రజాపాలన ప్రభుత్వం విజయవంతంగా 1,000 రోజులు పూర్తి చేసుకోవడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులకు, ప్రజాప్రతినిధులకు, కాంగ్రెస్ శ్రేణులకు ఆయన శుభాకాంక్షలు తెలుపుతూ కార్యకర్తల సమక్షంలో 1000 రోజులు ప్రజాపాలన పూర్తి చేసుకున్నందుకు కేక్ కట్ చేసి మిఠాయి తినిపించారు. అనంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు





లర్పించారు. ఈ సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్లు పాలెపు చంద్రశేఖర్, గుడిపాటి సైదులు, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకరి జనార్ధన్, పచ్చిపాల వెంకన్న, కన్నెబోయిన వెంకటబిక్షం, నాయకులు జమ్మిలాల్, అశోక్ రెడ్డి, కందుకూరి లక్ష్మయ్య, కౌన్సిలర్లు బత్తుల శ్రీను, మల్లయ్య, తిరుమణి యాదగిరి, మాజీ ఎంపీపీ జెర్రిపోతుల శోభారాణి, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదవీ విరమణే.. ప్రజాసేవకు కాదు!



## - ప్రజల మనిషి గోపాలకృష్ణకు ఘన వీడ్కోలు..

## సేవలను కొనియాడిన ప్రజాప్రతినిధులు







**నడిగూడెం, సెప్టెంబర్ 2, ప్రజా జ్యోతి:**

నడిగూడెం మండల రెవెన్యూ శాఖలో వివిధ హోదాల్లో విధులు నిర్వహిస్తూ ప్రజలకు విశిష్ట సేవలందించిన గోపాలకృష్ణ సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు కొనియాడారు. నడిగూడెం రెవెన్యూ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన గోపాలకృష్ణకు బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు, అభినందన సభ నిర్వహించారు.తహసీల్దార్ ఎల్. మంగ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉద్యోగిగా గోపాలకృష్ణ అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేశారని అన్నారు. మండల ప్రజలతో మమేకమై, అందరికీ అందుబాటులో ఉంటూ సేవలందించి ప్రజల అభిమానాన్ని చూరగొన్నారని పేర్కొన్నారు.ఉద్యోగానికి పదవీ విరమణ ఉన్నా.. ప్రజాసేవకు విరమణ ఉండదని, గోపాలకృష్ణ తన అనుభవం, సేవా దృక్పథంతో భవిష్యత్తులోనూ సమాజానికి ఉపయోగపడాలని ఆకాంక్షించారు. రెవెన్యూ శాఖలో ఆయన అందించిన సేవలు కొత్త తరానికి ఆదర్శంగా నిలుస్తాయని వక్తలు పేర్కొన్నారు.కార్యక్రమంలో మునగాల తహసీల్దార్ సరిత, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బూత్కూరు వెంకటరెడ్డి, నడిగూడెం సర్పంచ్ దున్న శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్లు కొల్లు రామారావు, సంధ్య, లింగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఎం నాయకులు, పలువురు సర్పంచులు, ప్రజాప్రతినిధులు, విశ్రాంత ఉద్యోగులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోపాలకృష్ణను శాలువాతో ఘనంగా సన్మానించి, ఆయన సేవలను కొనియాడుతూ అభినందనలు తెలిపారు.

# కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ భారీ నిరసన

## - 420 అడుగుల ఫ్లెక్సీతో ప్రభుత్వ హామీలపై నిలదీత



**నకిరేకల్, సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి):**

కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో బుధవారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డితో పాటు నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. 420 హామీలను ప్రజలకు గుర్తుచేస్తూ 420 అడుగుల భారీ ఫ్లెక్సీని ప్రదర్శించారు. 1000 రోజుల పాలనలో నెరవేర్చని హామీలు, అమలు కాని పథకాలను 'బాకీ కార్డుల' రూపంలో ప్రదర్శిస్తూ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపారు. రైతులు, మహిళలు, యువత, నిరుద్యోగులు, విద్యార్థులు, పేదల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ భారీ ధర్నా నిర్వహించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు, అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న విధానాలకు పొంతన లేదని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ఇచ్చిన హామీలపై ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నకిరేకల్‌కు సీఎం ఏం ఇచ్చారు? మాజీ ఎమ్మెల్యే




చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో మంజూరైన 100 పడకల ఆసుపత్రిని ప్రారంభించడం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం నకిరేకల్ నియోజకవర్గానికి కొత్తగా చేసిందేమిటని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన అభివృద్ధి పనులకు కొనసాగింపు ఇచ్చి ప్రారంభించడం మాత్రమే చేసి వాటిని కాంగ్రెస్ ప్రభుత్వ ఘనతగా చెప్పుకోవడం సరికాదన్నారు. సెప్టెంబర్ 5న నకిరేకల్ పర్యటనకు వస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి.. నియోజకవర్గానికి కొత్తగా ఎన్ని అభివృద్ధి ప్రాజెక్టులు మంజూరు చేశారో, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలు చేశారో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. "కేసీఆర్ మంజూరు చేసిన పనులకు రిబ్బన్ కట్ చేయడం కాదు.. నకిరేకల్‌కు కొత్తగా ఏం ఇచ్చారో చెప్పాలి" అని చిరుమర్తి లింగయ్య అన్నారు. ఆరు గ్యారంటీల అమలు, రైతులు, యువత, మహిళలు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలపై సీఎం స్పష్టమైన సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

# వైఎస్సార్ సేవలను స్మరించుకోవాలి: కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

## బ్రాహ్మణవెల్లెంలలో ఘనంగా వైఎస్సార్ 17వ వర్ధంతి

**నార్కెట్‌పల్లి, సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి):**

నార్కెట్‌పల్లి మండలం బ్రాహ్మణవెల్లెంల గ్రామంలో దివంగత నేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ ప్రజల సంక్షేమం కోసం అమలు చేసిన పథకాలు, ఆయన అందించిన సేవలను కాంగ్రెస్ నాయకులు స్మరించుకున్నారు. పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి వైఎస్సార్ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర



కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్, చిట్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి, నకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బత్తుల ఉషయ్య, వడ్డే భూపాల్‌రెడ్డి, పాశం శ్రీనివాస్‌రెడ్డి, పబ్బతి వెంకట్‌రెడ్డి, కోమటిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,



బ్రాహ్మణవెల్లెంల సర్పంచ్ ధర్మయ్య, వేముల సత్తయ్య, యానాల రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే నకిరేకల్, నార్కెట్‌పల్లి, చిట్యాల, కట్టంగూర్, కేతేపల్లి, రామన్నపేట మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 'ఆరు గ్యారెంటీలు' పచ్చి మోసం

## - మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ ధ్వజం





**దేవరకొండ, సెప్టెంబర్ 02, (ప్రజా జ్యోతి) :**

దేవుడి సాక్షిగా ఒట్టేసి ప్రజలను వంచించిన కాంగ్రెస్ వచ్చే నెల అన్నారు.. 100 రోజులన్నారు.. 1000 రోజులు కావస్తున్నా అమలు శూన్యం ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించాల్సిన బాకీలను వెంటనే చెల్లించాలి.రైతులు, మహిళలు, యువతను నట్టేట ముంచిన రేవంత్ రెడ్డి సర్కార్ దేవరకొండ మాజీ శాసనసభ్యుడు రమావత్ రవీంద్ర కుమార్కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 'ఆరు గ్యారెంటీలు', 420 హామీలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను తీవ్రంగా వంచించిందని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.బుధవారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల విఫల పాలనకు నిరసనగా దేవరకొండ నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి, బస్టాండ్ వద్ద మహాధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రమావత్ రవీంద్ర కుమార్....మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు, రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, ఉద్యోగులు, సంక్షేమ పథకాల పరిస్థితిపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఎన్నికల సమయంలో అప్పటి పీసీసీ అధ్యక్షుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్కతో పాటు కాంగ్రెస్ అభ్యర్థులు దేవాలయాల్లో దేవుళ్ల సాక్షిగా ఒట్లు వేసి 'గ్యారెంటీ కార్డులు' పంపిణీ చేశారని ఆయన గుర్తుచేశారు. 2023 డిసెంబర్ 9న అధికారంలోకి వచ్చిన మొదటి రోజే సంతకం చేసి, 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను సంపూర్ణంగా అమలు చేస్తామని ప్రజలను నమ్మించారని తెలిపారు. అయితే 100 రోజుల గడువు దాటి దాదాపు 1000 రోజులు కావస్తున్నా హామీల అమలు మాత్రం శూన్యంగా ఉందని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయని హామీల కారణంగా వివిధ వర్గాలకు చెల్లించాల్సిన బకాయిలను రమావత్ రవీంద్ర కుమార్ వివరించారు.మహిళలకు: 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.2,500 ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని, ఈ లెక్కన ఒక్కో మహిళకు రూ.82,500 బకాయి ఉందన్నారు.కళ్యాణలక్ష్మి: పథకం కింద తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని, దేవరకొండ నియోజకవర్గంలో చెక్కులు పొందిన సుమారు 5,000 మంది ఆడబిడ్డలకు తులం బంగారం బకాయి ఉందన్నారు.మహిళా విద్యార్థినులు: అర్హులైన విద్యార్థినులకు ఉచిత స్కూటర్ల పంపిణీ హామీని గాలికొదిలేశారని విమర్శించారు.రైతులు: ఎకరానికి రూ.15,000 రైతు భరోసా ఇస్తామని చెప్పి, పాత పథకం కింద ఇచ్చే మొత్తాన్ని కూడా సక్రమంగా ఇవ్వలేదని ఆరోపించారు. నాలుగు ఎకరాల రైతుకు రైతు భరోసా రూపంలోనే దాదాపు రూ.1,02,000 బకాయి ఉందన్నారు.పింఛన్లు: వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మికులకు ఇస్తున్న రూ.2,000 పింఛన్‌ను రూ.4,000కు పెంచుతామని హామీ ఇచ్చి అమలు చేయలేదని, పెంచాల్సిన రూ.2,000 చొప్పున ఒక్కో లబ్ధిదారునికి రూ.66,000 బకాయి పడిందన్నారు.దివ్యాంగులు: రూ.6,000 పింఛన్ ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని, ఒక్కో దివ్యాంగుడికి రూ.66,000 బకాయి ఉందన్నారు.రుణమాఫీ: రూ.2 లక్షల పూర్తిస్థాయి రుణమాఫీ చేస్తామని చెప్పి రైతులను మోసం చేశారని ఆరోపించారు.ధాన్యం బోనస్: వడ్ల కొనుగోలుపై క్వింటాలుకు రూ.500 బోనస్ అన్ని రకాల ధాన్యానికి ఇస్తామని చెప్పి, ఇప్పుడు నిబంధనల పేరుతో రైతులను మోసం చేస్తున్నారని విమర్శించారు.ఎకరానికి రూ.12,500 చొప్పున గత ఆరు పంటలకు కలిపి రైతుకు రూ.75,000 వరకు బోనస్ బకాయి ఉందన్నారు.వ్యవసాయ, ఉపాధి కూలీలు: ఏడాదికి రూ.12,000 ఇస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో రెండేళ్లకు రూ.24,000 చొప్పున బకాయి ఉందన్నారు.ఆటో డ్రైవర్లు: ఏడాదికి రూ.12,000 చొప్పున రెండేళ్లకు రూ.24,000 ప్రభుత్వం చెల్లించాల్సి ఉందన్నారు. విద్యార్థులు: రూ.5 లక్షల విద్యా భరోసా కార్డుల హామీ అమలు కాలేదని, గత ప్రభుత్వం నుంచి పెండింగ్‌లో ఉన్న దాదాపు రూ.12,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.నిరుద్యోగులు: నెలకు రూ.4,000 నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని, ఈ లెక్కన ఒక్కో నిరుద్యోగికి రూ.1,32,000 బకాయి పడిందన్నారు. ఉద్యోగాలు: రెండు లక్షల ఉద్యోగాల భర్తీ హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని విమర్శించారు.రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, నిరుద్యోగులు, కార్మికులు ఇలా అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని రమావత్ రవీంద్ర కుమార్ మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయడంతో పాటు ప్రజలకు ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, యువత, రైతులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

---

# దేవరకొండలో బిఆర్ఎస్ పార్టీ భారీ బైక్ ర్యాలీ, ధర్నా.. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళమెత్తిన వడ్త్య రమేష్

**దేవరకొండ, సెప్టెంబర్ 02, (ప్రజా జ్యోతి) :**





కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలతో ప్రజలను నమ్మించి, అధికారంలోకి వచ్చిన తర్వాత వారిని గాలికి వదిలేసిందని బిఆర్ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ నాయకుడు వడ్త్య రమేష్ తీవ్రంగాధ్వజమెత్తారు. ప్రజలను మోసం చేస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె దిగక తప్పదని ఆయన హెచ్చరించారు.బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆదేశాల మేరకు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రామావత్ రవీంద్ర కుమార్ ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలో కాంగ్రెస్ ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకొండ టౌన్‌లో భారీ బైక్ ర్యాలీ చేపట్టి, అనంతరం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు వడ్త్య రమేష్ ముఖ్య భూమిక పోషించి మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని సక్రమంగా అమలు చేయడం లేదని, నిరుద్యోగులను, రైతులను, మహిళలను అన్ని వర్గాల ప్రజలను వంచిస్తోందని నాయకులు మండిపడ్డారు. ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు, పీఏసీఎస్ చైర్మన్, రాష్ట్ర నాయకుడు లోకసాని తిరుపతయ్య, ఘనపురం శంకర్, రామకృష్ణ, వెంకటేష్, బాలాజీ, విజయ్, నరసింహ, సరియ నాయక్, ప్రకాష్, సత్యం, నరేందర్, వడ్త్య బలరాం, పురుషోత్తం, కోటేష్, రమేష్, జవహర్ లాల్, అమ్మ నాయక్, దుర్గా మరియు నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నాయకులు, పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధికి కృషి

## - బిఆర్ఎస్ నాయకులు పిల్లుట్ల రఘు

**గరిడేపల్లి,సెప్టెంబర్ 2,(ప్రజా జ్యోతి):**

ఆలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని బిఆర్ఎస్ హుజూర్నగర్ నియోజకవర్గ నాయకులు పిల్లుట్ల రఘు అన్నారు.మండలంలోని కల్మల చెరువు గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ హరిహరసుత శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం లో గురువారం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.రెండు రోజుల క్రితం ఆలయంలో నెలకొ న్న నీటి కొరతను కమిటీ సభ్యులు ఆయన దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఆలయ ప్రాంగణంలో భక్తుల తాగునీటి, ఆలయ అవసరాల కోసం నూతన బోర్ ఏర్పాటుకు చేయూత అందించారు.అంతకు ముందు ఆలయంలో గణపతి పూజ,భూమి పూజ, స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి ఇచ్చిన హామీ మేరకు బోరు పనులను ప్రారంభించారు. నీటి సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపిన రఘుకు ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు, భక్తులు పూలమాలలు శాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బచ్చలకూరి శ్రీనివాస్ టిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు గుగులోతు కృష్ణ నాయక్ మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ వెంకటరమణారెడ్డి దస్తగిరి, హుజూర్నగర్ నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ జెడ్పీటీసీలు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



## కళాకారుల గుర్తింపు కార్డుల కోసం దరఖాస్తులు - డప్పు సతీష్

**గరిడేపల్లి,సెప్టెంబర్ 2,(ప్రజా జ్యోతి):**

రాష్ట్ర ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో జానపద కళాకారులకు గుర్తింపు కార్డులు జారీ చేసే కార్యక్రమం ప్రారంభమైందని డప్పు కళాకారుడు,సతీష్ మ్యూజిక్ అకాడమీ డైరెక్టర్ అమరవరపు సతీష్ తెలిపారు.గురువారం ఆయన గరిడేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో అర్హులైన జానపద కళాకారులందరూ ప్రభుత్వం ఏర్పాటుచేసిన టి జి డి టి కల్చర్.కామ్ అని వెబ్సైట్ ద్వారా సంబంధిత పత్రాలతో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న అనంతరం ప్రతి కళాకారుడికి గుర్తింపు కార్డు ఇవ్వనున్నట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని జానపద కళాకారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సతీష్ కోరారు.



## చిన్నారులకు టీకాలతోనే సంపూర్ణ ఆరోగ్యం

**పెన్ పహాడ్, సెప్టెంబర్ 2(ప్రజా జ్యోతి):**

చిన్నారులకు సకాలంలో టీకాలు వేయించడం ద్వారానే సంపూర్ణ ఆరోగ్య రక్షణ లభిస్తుందని సిహెచ్వో ఆకారపు సైదమ్మ అన్నారు.మండల కేంద్రంలోని అంగన్వాడీ సెంటర్-3 లో బుధవారం డాక్టర్ రాజేష్ ఆదేశాల మేరకు చిన్నారులకు ఇమ్యూనిజేషన్ టీకాలు వేసే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిహెచ్వో సైదమ్మ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న టీకాలను ప్రతి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని, నిర్లక్ష్యం చేయడం వల్ల చిన్నారులు అనేక ప్రాణాంతక వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు పులమ్మ, దుర్గ భవాని, అంగన్వాడీ టీచర్ ఊర్మిళ, ఆశా వర్కర్లు కవిత, వెంకటరమణ, ప్రీ ప్రైమరీ టీచర్లు పావని, నవ్య, ఆయా వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## అమీనాబాద్ లో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు

**అనంతగిరి (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 02:**

అనంతగిరి మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.గ్రామంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రైతులకు,పేదలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఆరోగ్యశ్రీ, 108,ఫీజు రీయింబర్స్ మెంట్,ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు.వైఎస్సార్ ఆశయ సాధనకు కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతర కృషి చేస్తుందని, ఆయన బాటలోనే రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు.పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు.ఆయన ఆశయాలను ప్రతి కార్యకర్త ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వార్డు సభ్యులు బోడపూడి లక్ష్మీనారాయణ మీసాల రాజేష్, మాజీ ఉప సర్పంచ్ దేవపంగు కృష్ణ, బత్తిని రాజయ్య, కార్యకర్తలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## దేవరకొండ నియోజకవర్గం: చిత్రియాలలో శ్రీ అంకాలమ్మ తల్లి జాతర, కంఠా మహేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

**దేవరకొండ, సెప్టెంబర్ 02, (ప్రజా జ్యోతి) :**



నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం చందంపేట మండలం చిత్రియాల గ్రామ పంచాయతీ పరిధిలో శ్రీ అంకాలమ్మ తల్లి జాతర మరియు కంఠా మహేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గం నాయకుడు వడ్త్య రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని, స్వామివార్లకు, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు వడ్త్య రమేష్ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో చిత్రియాల సర్పంచ్ చాట్ల చిరంజీవి, మాజీ జడ్పీటీసీ బోయపల్లి శ్రీనివాస్, బోయపల్లి రాములు, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రామలింగం, పవన్, శ్రీశైలం లతో పాటు స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.



# క్యాంప్ ఆఫీస్‌పై బీజేపీ దాడి హేయమైన చర్య

## - దాడులకు ప్రతి దాడులు తప్పవు

## - మోడీ అమిత్ శా,బీజేపీ విష సంస్కృతి తెలంగాణ లో చెల్లదు

## - బీజేపీ కి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన

## - ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి





**భువనగిరి,సెప్టెంబర్ 2(ప్రజాజ్యోతి)**

భువనగిరి ఎమ్మెల్యే,క్యాంప్ కార్యాల యం పై నిన్న బీజేపీ నాయకులు,కార్యకర్తలు దాడికి పాల్పడిన ఘటనను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.ఈ సంద ర్భంగా క్యాంప్ కార్యా లయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, "క్యాంప్ ఆఫీస్‌పై దాడి చేయడం హేయమైన చర్య ఇది రాజకీయం కాదు. ప్రజాస్వామ్యంపై దాడి అని అన్నారు.ఎన్నికలు వచ్చి నప్పుడు రాజకీయాలు చేయాలని,ప్రత్యర్థులపై నిర్మాణాత్మక విమర్శలు చేయాలి తప్ప దాడులు, హింసకు పాల్పడటం ప్రజాస్వామ్య సంస్కృతి కాదని అన్నారు.మారణా యుధాలతో క్యాంప్ కార్యాలయంపై దాడి చేయడం సిగ్గు చేటు పిరికిపంద చర్య అని అన్నారు.ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజా వేదిక అని,భువనగిరిలో ఇలాంటి దాడుల సంస్కృతి గతంలో ఎన్నడూ లేదన్నారు.ఢిల్లీ నుంచి మోడీ అమిత్ షా డైరెక్షన్‌లో బండి సంజయ్ మరియు బీజేపీ నాయకులు గుండా రాజకీయాలను ప్రోత్సహి స్తున్నారని "ఇన్ని రోజులు మేము సంయమనం పాటించామని మా ఓపికను బలహీనతగా భావించొద్దని హద్దులు దాటితే దాడులకు ప్రతి దాడి చేస్తే బీజేపీ వాళ్ళకు పుట్ట గతులు ఉండవని హెచ్చరించారు.ఇటీవల నల్గొండలో మంత్రి ఇంటిపై జరిగిన దాడిని కూడా ప్రస్తావిస్తూ,బీజేపీ హింసాత్మక రాజకీయాలకు స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు.చెప్పేది రాముడి పేరు.చేసేది రావణకాండ అన్న రీతిలో బీజేపీ వ్యవహరిస్తోందని,నిన్నటి ఘటన అనంతరం కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు సంయమనం పాటించారని, లేకపోతే భువనగిరి బీజేపీ ఆనవాళ్ళు లేకుండా చేసేవారని అన్నారు. ఇకనైనా బుద్దిగా మసులుకోవాలని లేదంటే భయానక వాతావరణం చూడాల్సి వస్తుందని బీజేపీ కి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

---

# నేతన్నల గోడు మంత్రికి.. "సమస్యల పరిష్కారానికి హామీ"

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 2 (ప్రజాజ్యోతి):**



చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పోచంపల్లి పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు అంకం పాండు ఆధ్వర్యంలో సంఘం ప్రతినిధులు తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా త్రిఫ్ట్ పథకం ఆర్‌డీ–2 నిధులను ప్రభుత్వం నుంచి వెంటనే జమ చేయాలని, అలాగే నేతన్న భరోసా పథకం కింద ప్రతి మూడు నెలలకు ఒకసారి చేనేత కార్మికుడికి రూ.4,500, అనుబంధ కార్మికుడికి రూ.1,500 చొప్పున వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని కోరారు.చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా విని, ఈ విషయాలను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు అంకం పాండు, ఉపాధ్యక్షులు భారత భూషణం, ప్రధాన కార్యదర్శి బొమ్మ హరిశంకర్, సహాయ కార్యదర్శి బిట్ల గణేష్, కోశాధికారి రుద్ర సూర్యప్రకాష్, డైరెక్టర్లు పొట్టబత్తిని వేణుకుమార్, కటకం శ్యాంసుందర్, గుండేటి శివరాజు, కురపాటి భాస్కర్, గుండు రాజేశ్వరి, గుర్రం హేమలత తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నేతల ఘన నివాళి

**నకిరేకల్, సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి):**

దివంగత నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా నకిరేకల్ మెయిన్ సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు లింగాల వెంకన్న, మాజీ సర్పంచ్ పన్నాల రాఘవరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ రజిత శ్రీనివాస్, 4వ వార్డు మాజీ కౌన్సిలర్ గజుల సుకన్యతో పాటు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా వైఎస్సార్ 17వ వర్ధంతి

**మల్లేపల్లి, సెప్టెంబర్ 2 (ప్రజాజ్యోతి):**

మల్లేపల్లి మండల కేంద్రంలో దివంగత నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. వైఎస్సార్ ప్రజల సంక్షేమం కోసం అమలు చేసిన పథకాలు, ఆయన అందించిన సేవలను స్మరించుకున్నారు. పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి వైఎస్సార్ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.వైఎస్సార్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కాసర్ల వెంకటేశ్వర్లు, నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేమన్ రెడ్డి,రాజేందర్ రెడ్డి, బంజారా సేవా సంఘం మల్లేపల్లి మండల అధ్యక్షుడు లాలునాయక్,గుర్రపు తండా సర్పంచ్ సేవా నాయక్,గంధం సురేష్,సురేష్ నాయక్,మాడ్గుల యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వరి చేనులో శాస్త్రవేత్తల బృందం.. చీడపీడలపై రైతులకు భరోసా!

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 2 (ప్రజాజ్యోతి):**

మండలంలోని అంతమ్మగూడెం గ్రామంలో వ్యవసాయ విశ్వ విద్యాలయం, కంపసాగర్‌కు చెందిన శాస్త్రవేత్తలు బుధవారం వరి పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పంటల్లో చీడపీడలు, తెగుళ్ల ప్రభావాన్ని గుర్తించి, నివారణకు శాస్త్రీయ పద్ధతులు, మందుల సముచిత వినియోగం, జీవసేంద్రీయ నియంత్రణ, సాగునీటి నిర్వహణపై రైతులకు సూచనలు అందించారు. పంట ఆరోగ్యం, దిగుబడులు మెరుగుపడేందుకు శాస్త్రవేత్తల సూచనలు పాటించాలని తెలిపారు.కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రాములమ్మ, స్వాతి, డాట్ సెంటర్ శాస్త్రవేత్త శ్రీలత, ఏఈఓ నరేష్, సర్పంచ్ గుమ్మి జంగారెడ్డి, ఉపసర్పంచ్ బండ మురళి, రైతులు గుమ్మి దామోదర్‌రెడ్డి, రావుల శ్రీనివాసరెడ్డి, రావుల రామ్‌రెడ్డి, పిసాటి మాసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రెండేళ్ల తర్వాత వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే..!

## - మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్



**హాలియా,సెప్టెంబర్2(ప్రజా జ్యోతి)**

గత శాసనసభ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు,420 హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ తీవ్రస్థాయిలో విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి1000 రోజులు పూర్తయిన సందర్భాన్ని నిరసిస్తూ,బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బుధవారం హాలియా పట్టణంలో బీఆర్ఎస్ శ్రేణులు భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.స్థానిక బస్టాండ్ నుండి ప్రధాన చౌరస్తా వరకు నాయకులు,కార్యకర్తలు భారీ నిరసన ర్యాలీ చేపట్టి, అనంతరం ప్రధాన సెంటర్‌లో బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా నోముల భగత్ మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే 6 గ్యారంటీలతో పాటు 420 హామీలను నెరవేరుస్తామని మాటిచ్చి కాంగ్రెస్ పార్టీ ప్రజలను దారుణంగా మోసం చేసిందని మండిపడ్డారు.1000 రోజులు గడిచినా ఏ ఒక్క హామీని పూర్తిస్థాయిలో నెరవేర్చలేకపోయిందని ఆరోపించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతున్నాయే తప్ప,చేతలు మాత్రం గడప దాటడం లేదని ఎద్దేవా చేశారు.దాచుకోవడం, దోచుకోవడమే నైజంగా ఈ ప్రభుత్వం పనిచేస్తోందని ధ్వజమెత్తారు.ఈ 1000 రోజుల పాలనలో విద్యార్థులు, యువకులు,నిరుద్యోగులు, మహిళలు,రైతులు,కూలీలు ఇలా ఏ ఒక్క వర్గాన్ని కూడా ప్రభుత్వం సంతృప్తి పరచలేకపోయిందని,అందరినీ వంచించిందని విమర్శించారు. కాంగ్రెస్ మాటలు నమ్మి ఓటేసి



మోసపోయామని ప్రజలు ఇప్పుడు గ్రహించారని తెలిపారు.మరో రెండేళ్ల తర్వాత రాష్ట్రంలో మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, విస్మరించిన హామీలను గ్రామగ్రామాన ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో రాష్ట్ర ట్రైకార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు,పిడిగం నాగయ్య,రవి నాయక్,మాజీ కౌన్సిలర్ వర్ర వెంకట్ రెడ్డి,వడ్డే సతీష్ రెడ్డి,చిట్టి ప్రోలు శ్రీనివాస్, సురభి రాంబాబు,పొదిల శ్రీనివాస్,సైదాచారి,షేక్ సలీమ్, వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంట్లో చోరీ.. ఇద్దరు అరెస్ట్, రిమాండ్ తరలింపు

**హుజూర్ నగర్ సెప్టెంబర్ 2: (ప్రజా జ్యోతి)**



మండల పరిధిలోని అమరవరం గ్రామంలో ఓ ఇంట్లో చోరీకి పాల్పడిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు చాకచక్యంగా పట్టుకుని, వారి వద్ద నుంచి చోరీ సొత్తును స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. బుధవారం ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.అమరవరం గ్రామానికి చెందిన చేపూరి రామారావు కిరాణా షాపు నిర్వహిస్తున్నారు. ఈ నెల 22న రామారావు తన భార్య సత్యవతితో కలిసి కంటి వైద్యం కోసం హైదరాబాద్‌కు వెళ్లారు. దీంతో ఇంటికి తాళం వేసి ఉండటాన్ని గమనించిన అదే గ్రామానికి చెందిన కందుల కరుణాకర్ (తండ్రి: రవి) ఈ నెల 25వ తేదీ అర్ధరాత్రి ఇంట్లోకి చొరబడ్డాడు.గడ్డపారతో ఇనుప బీరువాను పగులగొట్టి అందులో ఉన్న మూడు బంగారు ఉంగరాలు, రూ.15 వేల నగదును దొంగిలించాడు. అనంతరం తన స్నేహితుడైన గుంజ సాయికుమార్ (తండ్రి: వెంకన్న)కు ఉంగరాలను విక్రయించినట్లు పోలీసులు తెలిపారు.సమాచారం అందుకున్న పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకున్నారు. వారి వద్ద ఉన్న చోరీకి గురైన బంగారు ఉంగరాలను రికవరీ చేశారు. అనంతరం ఇద్దరు నిందితులను బుధవారం కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.



# 28వ డివిజన్ లో పేదలకు కళ్లద్దాల పంపిణి..

## - డివిజన్ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకారం అందిస్తా..

## - నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి

**నల్లగొండ సెప్టెంబర్ 2,(ప్రజా జ్యోతి ):**

సామాజిక సేవా కార్యక్రమాలు ఇతరులకు ఆదర్శంగా,స్ఫూర్తిదాయకంగా ఉండాలని నల్గొండ మున్సిపల్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి అన్నారు.నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ లో ఒంటి స్తంభం వద్ద శివాలయంలో మేయర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్థానిక కార్పొరేటర్ గుండెబోయిన పుష్పలత వెంకటేశ్వర్లు యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి అద్దాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... 28వ డివిజన్ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకారం అందిస్తానని మ తెలిపారు.డివిజన్లోని పేదలకు స్థానిక కార్పొరేటర్ ఆధ్వర్యంలో కళ్లద్దాలు పంపిణీ చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ గుండెబోయిన పుష్పలత వెంకటేశ్వర్లును అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్ యాదవ్, యాదవ సంఘం నాయకులు, స్థానిక నాయకులు జెల్లా సత్తయ్య, దాసోజు వాసు, జి.లోహిత్, ఎండి నజర్ భాయ్, జి. పవన్, భాగ్యలక్ష్మి, మండల జ్యోతి ,ఉడత సత్యవతి, అశోక్, నాగరాజు ,సురేష్, గౌడ్, బషీర్, షఫీక్, చెన్నగోని వెంకన్న ,ప్రేమ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమల్లో కాంగ్రెస్ పార్టీ విఫలం

## - హుజూర్ నగర్‌లో బీఆర్ఎస్ సమరభేరి

## - హామీలను ప్రస్తావిస్తూ 420 మీటర్ల భారీ ఫ్లెక్సీ ప్రదర్శన

**హుజూర్ నగర్ సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి)**

కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనలో ఆరు గ్యారంటీల అమలులో వైఫల్యాలను నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం హుజూర్ నగర్ అడ్డరోడ్డులో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బాకీ కార్డుల పంపిణీ తో పాటు కాంగ్రెస్ హామీలను ప్రస్తావిస్తూ 420 మీటర్ల ఫ్లెక్సీ ని ప్రదర్శించారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఆదేశాలతో కార్యక్రమం నిర్వహించినట్లు హుజూర్‌నగర్ బీఆర్ఎస్ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చి, 1000 రోజులు గడిచినా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సెప్టెంబర్ 2 నుంచి 8 వరకు బీఆర్ఎస్ రాష్ట్రవ్యాప్తంగా వివిధ నిరసన కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు.కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసి కొప్పుల సైదిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు,మాజీ పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ గౌడ్ సీనియర్ నాయకులు డాక్టర్ కే






ఎల్ అండ్ రెడ్డి ములకలపల్లి రాంబాబు నగేష్ రాథోడ్ దొడ్డ నరసింహారావు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాగిళ్ల మురళికి అసిస్టెంట్ రిజిస్ట్రార్ గా పదోన్నతి

## - మంత్రి కోమటిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నాగిళ్ల మురళి

**నల్లగొండ సెప్టెంబర్ 2,(ప్రజా జ్యోతి ):**

తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ (టీఎన్జీవో) జిల్లా అధ్యక్షుడిగా పనిచేస్తున్న నాగిళ్ల మురళికి పదోన్నతి లభించింది. కో-ఆపరేటివ్ డిపార్ట్మెంట్లో సీనియర్ ఇన్స్పెక్టర్ నుంచి అసిస్టెంట్ రిజిస్టర్ గా పదోన్నతి పొందారు.ఈ సందర్భంగా బుధవారం రాష్ట్ర రోడ్లు, భవనాలు , సినిమటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని హైదరాబాదులో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి ఆశీర్వాదం తీసుకున్నారు.ప్రభుత్వ ఉద్యోగులు ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ సేవకులుగా పనిచేస్తూ వారి మన్ననలు పొందాలని ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సూచించారు.ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలులో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర కీలకమని అన్నారు.ప్రభుత్వ ఉద్యోగులకు తాము ఎల్లవేళలా అండగా ఉంటామని, వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు చేపూరి నరసింహ చారి, టీఎన్జీవో మాజీ పూర్వ జిల్లా అధ్యక్షుడు ఏడుదొడ్ల వెంకట్రామిరెడ్డి, జిల్లా కార్యదర్శి జే.శేఖర్ రెడ్డి, మనోజ్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



# నార్కట్ పల్లి జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థులకు ఉచిత యూనిఫాంల పంపిణీ

**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి) :**

నార్కట్ పల్లి మండల కేంద్రంలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్.పి.హెచ్.ఎస్) విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠశాల యూనిఫామ్‌లను మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ చేతుల మీదుగా బుధవారం విద్యార్థినీ విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సర్పంచ్ ఆకాంక్షించారు.



# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలతో 420 ఫీట్ల భారీ ఫ్లెక్సీ ప్రదర్శన

## - 1000 రోజుల కాంగ్రెస్ పాలన అంతా శూన్యం.








**భువనగిరి సెప్టెంబర్ 2(ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పిలుపు మేరకు స్థానిక గాంధీ పార్క్ నుండి బాబు జగ్జీవన్ రాం చౌరస్తా వరకు కాంగ్రెస్ పార్టీ 420 హామీల 420 ఫీట్ల భారీ ఫ్లెక్సీ ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యాదాద్రి భువనగిరి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి తో కలిసి పాల్గొన్న భువనగిరి మాజీ శాసన సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జ్ పైళ్ల శేఖర్ రెడ్డి మాజీ జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి ఈ సందర్బంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతు కాంగ్రెస్ దొంగ మాటలు 420 దొంగ హామీల పేరుతో గద్దెనెక్కి నేటికీ 1000 రోజులు గడుస్తున్న ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందన్నారు.నాడు కెసిఆర్ హయాంలో ఆగిపోయిన పనులను పూర్తి చేసి అంతా మేమే చేశామంటూ డప్పు కొట్టుకుంటున్నారు తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదన్నారు.కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలకు తులం బంగారం అంటూ ,18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు 2500/- అంటూ, చదువుకునే విద్యార్థినిలకు స్కూటీలు , నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి వంటివి అమలు చేస్తామని దొంగ మాటలు చెప్పి అధికారం లోకి వచ్చారు. ఇప్పటివరకు రాష్ట్రంలో ఎక్కడ చూసినా కేసీఆర్ గారి హయాంలో జరిగిన పనులు తప్ప కాంగ్రెస్ పార్టీ చేసింది ఏమీ లేదు. భువనగిరి పట్టణ సింగన్న గూడెం చౌరస్తా వద్ద 444 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయంలో పూర్తిగా కాంగ్రెస్ పార్టీ విఫలమైందన్నారు. 444 ఇండ్లను ఆనాటి కేసిఆర్ నాయకత్వంలో కట్టారు. కానీ తర్వాత జరిగిన ఎన్నికలలో బిఆర్ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వం రావడం వలన కొంత శాతం పనులు ఆగిపోయాయన్న విషయం అందరికీ తెలిసిందే. కానీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ మొత్తం మేమే డబల్ బెడ్ రూమ్ ఇండ్లను కట్టామని ప్రగల్బాలు పలుకుతున్నారు. సొమ్ము బిఆర్ఎస్ పార్టీ ది,సోకు కాంగ్రెస్ ది అన్నట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ 1000 రోజుల పాలనలో కాంగ్రెస్ వాళ్ళు దొరికిన కాడికి దోచుకుంటున్నరు తప్ప రాష్ట్ర ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రజలను గాలికి వదిలేసి వారి కుటుంబాలను మాత్రమే బాగు చేసుకుంటున్నారని మండిపడ్డారు. ఇప్పటి కూడా పల్లెలలో సారు కారు కేసీఆర్ కావాలంటూ గ్రామీణ ప్రజలు కోరుకుంటున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వచ్చేది కేసీఆర్ ప్రభుత్వం ఖబర్దార్ కాంగ్రెస్ నాయకురాలా గుర్తుపెట్టుకోండి.. ఎవరెవరు ఏమేమి చేస్తున్నారో రాసి పెట్టుకుంటున్నాం,మా కెసిఆర్ గారి ప్రభుత్వం వచ్చినంకా చర్యలు తప్పదంటూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో ఏకపక్ష నిర్ణయాలు సహించం

## - ఉప సర్పంచ్ రాజు రాథోడ్



**పాలకవీడు, సెప్టెంబర్ 2(ప్రజా జ్యోతి ):**

జాన్‌పహాడ్ దర్గా గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక విషయంలో పాలకవర్గ సభ్యులకు(ఉప సర్పంచ్,వార్డు మెంబర్లు) ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, వారి అభిప్రాయాలు తీసుకోకుండా ఏకపక్షంగా పేర్లు ప్రకటించడం తీవ్ర అభ్యంతరకరమైన విషయం.గ్రామపంచాయతీ అనేది ఒక్క వ్యక్తి ఇష్టానుసారంగా నడిచే వ్యవస్థ కాదు. ప్రజలచే ఎన్నుకోబడిన ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పాలకవర్గం అందరి భాగస్వామ్యంతో నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని . నిజమైన పేదలకు, అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు అందేలా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలని,నిజంగా అర్హులైన పేద కుటుంబాలకు న్యాయం జరగాలి తప్ప, కొందరి ఏకపక్ష నిర్ణయాలతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు కావడం సరైన పద్ధతి కాదు. ఇందిరమ్మ ఇళ్లు ఎవరి వ్యక్తిగత ఆస్తి కాదుఅవి పేద ప్రజల హక్కు. జాన్ పహాడ్ దర్గా గ్రామపంచాయతీ 15 ఇందిరమ్మ ఇళ్లలో 11 మంది లబ్ధిదారులు దర్గా వారికే కేటాయించటం ఏమిటని తండా వాసులు మండి పడుతున్నారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించి, పాలకవర్గ సభ్యులందరికీ సమాచారం అందించి, గ్రామసభలో చర్చించి, నిజమైన అర్హులైన పేదలకు మాత్రమే ఇళ్లు కేటాయించాలని సంబంధిత అధికారులను కోరుతున్నాము.ప్రజాస్వామ్యాన్ని పక్కన పెట్టి ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటే వాటిని ప్రజల ముందు ప్రశ్నిస్తాం. పేదలకు అన్యాయం జరిగితే న్యాయం కోసం అవసరమైన అన్ని ప్రజాస్వామ్య మార్గాల్లో పోరాటం చేస్తాం అని జాన్ పహాడ్ దర్గా ఉపసర్పంచ్ రాజు రాథోడ్ డిమాండ్ చేశారు.

# మండల కేంద్రంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి కి ఘన నివాళులు

**మోతె సెప్టెంబర్ 2(ప్రజాజ్యోతి ):**

ప్రజల మనసును గెలిచి, ఆదరణ పొందిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దిగువంత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని మోతె మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతేష్ రెడ్డి హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... పేదలు రైతులు సంక్షేమం కోసం ఆయన చేసిన కృషిని ప్రజల హృదయాల్లో జరగని ముద్ర వేసిన ఆయన నాయకత్వాన్ని స్మరించుకున్నారు. పేదల పక్షపాతిగా, రైతు బాంధవుడిగా, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించిన మహానేత వైయస్సార్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర కిసాన్ సెల్ కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి మాజీ జెడ్పిటిసి పందిళ్ళపల్లి పుల్లారావు, మోతే మండల యూత్ అధ్యక్షుడు వెలుగు వీరన్న, కాంగ్రెస్ మండల నాయకులు మామిడి వెంకటేశ్వర్లు, బొక్క ఎల్లారెడ్డి, మెట్టు నారాయణరెడ్డి, హనుమ రెడ్డి అయిదుబోయిన వెంకన్న, బొడ్డు సాలయ్య, బొల్లం నారాయణ, బొడ్డు నరసయ్య, దోసపాటి చిరంజీవి,గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీకాంత్, గురజాల వెంకన్న, రాపర్తి కాటంరాజు, దోసపాటి ఉపేందర్,గంగాధర్, సాలయ్య, తదితరులు పాల్గొన్నారు..



# ఘనంగా వైఎస్సార్ 17వ వర్ధంతి



**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి):**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా నార్కట్‌పల్లి మండలం బ్రాహ్మణవెల్లెంలలో ఆయన విగ్రహానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్, మునుగోడు నియోజకవర్గాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. “నాయకుడు అంటే ఎలా ఉండాలి, పేద ప్రజలకు ఏ విధంగా అండగా నిలవాలి అనే స్ఫూర్తిని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఇచ్చారు” అని అన్నారు. పేదలకు కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి తీసుకురావడంలో వైఎస్సార్ ప్రవేశపెట్టిన ఆరోగ్య పథకాలు కీలకమని తెలిపారు. రైతులకు ఉచిత విద్యుత్ అందించిన ఘనత వైఎస్సార్‌దేనన్నారు. పేదలు, రైతుల కోసం ఆయన అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలు దేశ చరిత్రలో ప్రత్యేకంగా నిలిచాయని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో కరువు, ఫ్లోరైడ్ సమస్యల పరిష్కారానికి ఉదయ సముద్రం ప్రాజెక్టు తీసుకువచ్చిన ఘనత వైఎస్సార్‌దేనని రాజగోపాల్‌రెడ్డి అన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రాజెక్టును పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రాజెక్టును పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించామని తెలిపారు. వైఎస్సార్ ఆశయాల సాధన కోసం నిరంతరం పనిచేస్తామని, ఆయన మాట ఇచ్చిన తర్వాత వెనక్కి తగ్గని నాయకుడిగా ఉన్నట్లే తాము కూడా ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటామని అన్నారు.
కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఇతర పార్టీల నాయకులను పార్టీలోకి ఆహ్వానించడం మంచిదేనని, అయితే తమను పక్కన పెట్టే ప్రయత్నాలను మాత్రం సహించబోమని వ్యాఖ్యానించారు. రాబోయేది రాజశేఖర్‌రెడ్డి యుగమేనని, నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకు అన్యాయం జరిగితే వారి తరఫున పోరాడతానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్, మాజీ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య, పబ్బతి రెడ్డి వెంకట్ రెడ్డి, కొమ్మనబోయిన మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ లో ‘హీటెక్కిన‘ రాజకీయం..!

## - నేటి కేటీఆర్ పర్యటన నేపథ్యంలో పోటాపోటీగా ప్లెక్సీ లు

## - కెటిఆర్ ను అడ్డుకుంటామంటున్న కాంగ్రెస్ ... సభ నిర్వహించి తీరుతాం అంటున్న బిఆర్ఎస్

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 02, (ప్రజాజ్యోతి):**




ఎన్నికలకు రెండేళ్ల గడువు ఉండగానే.. మిర్యాలగూడ పట్టణంలో రాజకీయ ‘సెగ‘ రగులుకుంది... 420 హామీలను కాంగ్రెస్ అమలు చేయడం లేదంటూ బిఆర్ఎస్... ‘రణభేరి ‘పేరిట నిరసన కార్యక్రమానికి శ్రీకారం చుట్టగా... 9 ఏళ్ల పాలనలో బిఆర్ఎస్ హామీలను నెరవేర్చక పోగా.. ప్రజాధనం ‘లూటీ‘చేసిందంటూ ప్రతిగా కాంగ్రెస్ నాయకులు ఆరోపణలు వ్యక్తం చేస్తూ ప్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారు... కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకు పోతామంటూ మిర్యాలగూడకు ఈనెల 3న,కేటీఆర్ రానున్న నేపథ్యంలో... గత వైఫల్యాలను ఎత్తిచూపుతూ మిర్యాలగూడ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పకుండా కేటీఆర్ వస్తే అడ్డుకుంటామంటూ కాంగ్రెస్ శ్రేణులు తీవ్రంగా హెచ్చరిస్తున్న నేపథ్యంలో మిర్యాలగూడలో రాజకీయం హీటెక్కింది... నేడు మిర్యాలగూడలో ఏమి జరగనుందోనని రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తితో ఎదురు చూస్తున్న పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు అంటూ రాసేవ వ్యాప్తంగా బిఆర్ఎస్ చేపడుతున్న నిరసన కార్యక్రమంలో భాగంగా గురువారం మిర్యాలగూడకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, కేటీఆర్ రానున్నట్లు,మాజీ మంత్రి గుంతకడ్ల జగదీశ్వర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు ప్రకటించారు. ప్లైఓవర్ నుండి రాజీవ్ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం రాజీవ్ చౌక్ వద్ద సభ నిర్వహించేందుకు పోలీసుల అనుమతి కోసం ప్రయత్నించినప్పటికీ, ట్రాఫిక్ ఇబ్బందుల దృశ్య రాజీవ్ చౌక్ వద్ద సభ నిర్వహించేందుకు పోలీసులు అనుమతి నిరాకరించారు. సభ ప్రాంగణాన్ని మరోచోట ఏర్పాటు చేసుకోవాలంటూ తెలపడంతో ఎన్ఎస్పీ క్యాంప్ గ్రౌండ్లో సభను నిర్వహించేందుకు సన్న హకాలు చేస్తున్నారు. మరోవైపు కాంగ్రెస్ శ్రేణులు కేటీఆర్ రాకను అడ్డుకుంటామని బహిరంగంగానే ప్రకటిస్తున్నారు. 9ఏళ్లపాటు ఆయన మంత్రిగా ఉండి, మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు నియోజకవర్గానికి, మిర్యాలగూడ పట్టణానికి వొరగ పెట్టిందేమీ లేదని, నియోజకవర్గ ప్రజలకు బహిరంగ క్షమాపణచెప్పి మిర్యాలగూడలో కాలు మోపాలని లేనిపక్షంలో అడ్డుకుంటామంటు న్నారు. బుధవారం సన్నాహక కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్ ప్లెక్సీలు ఏర్పాటు చేసి, భారీ ర్యాలీ నిర్వహించగా, మరోవైపు కాంగ్రెస్ పట్టణమంతా గత ప్రభుత్వం చేసిన మోసాలను ఎండగడుతూ భారీ ఎత్తున ప్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో రేపటి కార్యక్రమంలో ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు నెలకొంటాయో అని రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు మిర్యాలగూడ వైపు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.





# ప్రజా నాయకుడు.. కోట మల్లారెడ్డి కన్నుమూత పోచంపల్లి మండల వ్యాప్తంగా విషాదం

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 2 (ప్రజాజ్యోతి):**

ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ.. ఆపదలో అండగా నిలుస్తూ.. గ్రామాభివృద్ధికి మండలానికి తనవంతు సహకారం అందించిన ప్రజా నాయకుడు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, ప్రముఖ వ్యాపారవేత్త కోట మల్లారెడ్డి ఇక లేరు. బుధవారం ఉదయం గుండెపోటుతో ఆయన తుదిశ్వాస విడిచారు. ఆయన అకాల మరణవార్త తెలుసుకున్న కనుముక్కుల గ్రామంతో పాటు పోచంపల్లి మండల ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.కనుముక్కుల గ్రామం స్వస్థలంగా ఉన్న కోట మల్లారెడ్డి కొంతకాలంగా వనస్థలిపురంలో నివాసం ఉంటున్నప్పటికీ.. తన స్వగ్రామంతో, ప్రజలతో ఉన్న అనుబంధాన్ని మాత్రం ఎప్పుడూ5 వీడలేదు. ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, ఎవరు ఆపదలో ఉన్నా తనవంతు సహాయం అందిస్తూ అండగా నిలిచేవారని గ్రామస్థులు, బీఆర్ఎస్ నాయకులు కన్నీటి పర్యంతమవుతూ గుర్తుచేసుకున్నారు.

**ఆధ్యాత్మిక సేవలోనూ ప్రత్యేక ముద్ర**

కనుముక్కుల గ్రామంలో శ్రీశ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించడంలో మల్లారెడ్డి కీలక పాత్ర పోషించారు. ప్రతి ఏటా స్వామివారి కళ్యాణోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ గ్రామంలో పండుగ వాతావరణాన్ని నెలకొల్పేవారు. గ్రామ ప్రజలందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం ఆయనకు ఎంతో ఇష్టమైన కార్యక్రమంగా ఉండేది.

**పలు పదవుల్లో సేవలు**

కోట మల్లారెడ్డి గతంలో సింగిల్ విండో చైర్మన్‌గా, రైస్ మిల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. ఈ పదవుల్లో ఉన్న సమయంలో రైతులు, వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేశారని ఆయన అనుచరులు తెలిపారు. పోచంపల్లి మండల అభివృద్ధి పట్ల ఆయనకు ప్రత్యేక శ్రద్ధ ఉండేదని గుర్తుచేశారు. ఆయన సతీమణి కోట పుష్పలత గతంలో పోచంపల్లి మండల జడ్పీటీసీగా సేవలందించారు.

**కన్నీటి పర్యంతమైన నాయకులు**



కోట మల్లారెడ్డి మృతి వార్త తెలుసుకున్న భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, పోచంపల్లి మండల మాజీ ఎంపీపీ మాడుల ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మల్లారెడ్డి మరణం పార్టీకి, గ్రామానికి తీరని లోటని అన్నారు. ప్రజల పట్ల ఆయన చూపిన ఆప్యాయత, ఆపదలో అండగా నిలిచిన తీరు, గ్రామాభివృద్ధి కోసం చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. ప్రజల మధ్య చిరునవ్వుతో కనిపించే మల్లారెడ్డి ఇక కనిపించరనే వాస్తవాన్ని జీర్ణించుకోలేక గ్రామస్థులు, సన్నిహితులు కన్నీటి పర్యంతమయ్యారు. ఆయన చేసిన సేవలు, ఆయనతో ఉన్న అనుబంధం ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని పలువురు నివాళులర్పించారు. కోట మల్లారెడ్డి అంత్యక్రియలను శుక్రవారం ఆయన స్వగ్రామమైన కనుముక్కులలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## అంకితభావం.. ప్రజల్లో విశ్వాసం..

**నూతనకల్.. సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి):**

సాధారణ ప్రసవాలను ప్రోత్సహిస్తూ, గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో నూతనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రత్యేక గుర్తింపు పొందుతోందని వైద్యాధికారిని డాక్టర్ కీసర ఆశ్రిత రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక పీహెచ్ సీలో దిర్శనపల్లికి చెందిన బానోత్ గాయత్రి సాధారణ ప్రసవం చేశారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..వైద్యులు, నర్సింగ్ సిబ్బంది సమిష్టి కృషి, అంకితభావంతో పనిచేస్తుండటంతో గర్భిణులు ప్రసవాల కోసం ప్రభుత్వ ఆస్పత్రినే ఆశ్రయిస్తున్నారని అన్నారు.. గర్భిణులకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహిస్తూ, వారి ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించడం, అవసరమైన సూచనలు ఇవ్వడం, ప్రసవ సమయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం వంటి సేవలను సిబ్బంది అందిస్తున్నారని కొనియాడారు.. దీంతో పీహెచ్‌సీలో సాధారణ ప్రసవాలపై ప్రజల్లో నమ్మకం పెరుగుతోందన్నారు.. గతంలో ప్రసవాల కోసం ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించే వారు సైతం ప్రస్తుతం నూతనకల్ పీహెచ్‌సీ వైపు మొగ్గుచూపుతున్నారని పేర్కొన్నారు.. తల్లీబిడ్డల క్షేమమే లక్ష్యంగా వైద్య సిబ్బంది చేస్తున్న నిరంతర కృషి ఫలితంగానే ఈ మార్పు కనిపిస్తోందని వివరించారు.. ప్రసవ సమయంలో గర్భిణులకు ధైర్యం కల్పిస్తూ, అవసరమైన వైద్య సహాయం అందించడంలో సిబ్బంది చూపుతున్న సేవాభావం స్థానికుల ప్రశంసలు అందుకోవడం గర్వకారణం అన్నారు.. ప్రభుత్వ ఆస్పత్రిలోనే నాణ్యమైన ప్రసవ సేవలు అందుతున్నాయనే విశ్వాసం ప్రజల్లో బలపడుతోందని దీనికి గాయత్రి సాధారణ ప్రసవం ఉదాహరణగా ఆమె తెలిపారు.. ఈ కార్యక్రమంలో సిహెచ్ చరణ్ నాయక్, మౌనిక, ప్రియాంక, వెంకన్న, వెంకటమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు..



## విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి.. ఎస్‌జీఎఫ్ పోటీలు షురూ

**చింతలపాలెం, సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి):**

విద్యతో పాటు క్రీడలకూ ప్రాధాన్యం ఇవ్వాలని, క్రీడల్లో ప్రతిభ కనబరిచి మండలానికి, జిల్లాకు పేరు తీసుకురావాలని ఎంపీడీవో ఆండాలు విద్యార్థులకు సూచించారు. చింతలపాలెం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ లో ఎంఈఓ నారపరాజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు బుధవారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి.అండర్ - 14, అండర్ - 17 విభాగాల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీడీవో ఆండాలు, ఎస్సై పరమేష్ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల వంటి లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ కనబరిచి మండల, జిల్లా స్థాయిలను దాటి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. మండలంలోని 12 పాఠశాలలకు చెందిన సుమారు 400 మంది విద్యార్థులు ఈ క్రీడా పోటీల్లో పాల్గొంటున్నట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు షేక్ ఉస్మాన్ తెలిపారు. పోటీలను క్రీడాస్ఫూర్తితో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ భూపాల్‌రెడ్డి, సర్పంచ్ రామ్ కోటిరెడ్డి, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోర్తల సీతారెడ్డి, సీపీఎం మండల కార్యదర్శి సుందరమౌలేశ్వర్‌రెడ్డితో పాటు వివిధ పాఠశాలల ఇన్‌చార్జులు, పీఈటీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ 420 హామీలపై...
# 420 అడుగుల ప్లెక్సీ తో బి ఆర్ ఎస్ ర్యాలీ
## - మోసకారి కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన అంటూ నిరసన
## - 420 హామీలపై ప్రజలకు బాకీ కార్డుల పంపిణీ

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 02,( ప్రజాజ్యోతి ):**

మోసకారి కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని ఆరోపిస్తూ బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా బుధవారం మిర్యాలగూడ నియోజకవర్గ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలోభారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీలో గల బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం నుంచి నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి నిరసన



ర్యాలీ నిర్వహించారు. అనంతరం ధర్నా చేపట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తుచేస్తూ బాకీ కార్డులను ప్రజలకు పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలను 420 అడుగుల ఫ్లెక్సీపై ముద్రించి ప్రదర్శించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ




ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతులు, మహిళలు, యువత, వృద్ధులు, ఉద్యోగులు, పేదలు సహా అన్ని వర్గాల ప్రజలను హామీల పేరుతో మోసం చేసిందని ఆరోపించారు.ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ఎన్నికల హామీలను నెరవేర్చే వరకు బి ఆర్ ఎస్ పార్టీ ప్రజల తరపున నిరంతరం పోరాడుతుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహా రెడ్డి, చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, నల్లమోతు సిద్ధార్థ, ఎండి.యూసుఫ్, దుర్గంపూడి నారాయణ రెడ్డి, ఎండి.ఇలియాస్ ఖాన్, ధనావత్ చిట్టిబాబు నాయక్, భైరం సంపత్,అంగోతు హాతిరాం నాయక్, ఎండి.మగ్దూం పాషా,ఎండి. మాజీద్,ధనావత్ బాలాజీ నాయక్, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, కుర్ర సేవ్యా నాయక్,చౌగాని బిక్షం గౌడ్,కుందూరు వీరకోటి రెడ్డి, అమరావతి సైదులు యాదవ్,చిర్ర మల్లయ్య యాదవ్, పాలుట్ల బాబయ్య, వార్డు కౌన్సిలర్లు, ఇంచార్జ్ లు,మాజీ ప్రజాప్రతినిధులు, యువత, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

---

# నిరాధరణ గురైన వృద్ధ దంపతులకు...
# అండగా నిలిచిన సమాచార హక్కు వికాస సమితి

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి):**



బిడ్డల నిరాధారణకు గురైన వృద్ధ మిర్యాలగూడ మండలం దుబ్బాతండాకు చెందిన భూక్యా మాల్సూర్ దంపతులకు అండగా నిలిచి పరిస్థితి ని చక్కదిద్ది, కుటుంబ సభ్యులను ఏకం చేశారు సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ యర్రమాద కృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు బైరు సైదులు గౌడ్ లు .వ్యక్తిగత పని నిమిత్తం మిర్యాలగూడ ఆర్డీవో కార్యాలయానికి వెళ్లిన సమయంలో కార్యాలయం బయట ఇబ్బందులు పడుతున్న వృద్ధ దంపతులను గమనించిన వారు,వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారని, తమ పేరుతో ఉన్న భూములకు పట్టా హక్కులు పొందిన అనంతరం పిల్లలు తమనుపట్టించుకోవడం లేదని,పోషణ,అనారోగ్య సమస్యలకు అవసరమైన ఆర్థిక సహాయం అందించడం లేదని వృద్ధ దంపతులు ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు.దీంతో వారి కుమారులు, కుమార్తెలు ను పిలిపించి వృద్ధుల సంరక్షణ చట్టంపై వారికి అవగాహనకల్పించారు. వృద్ధులను నిర్లక్ష్యం చేస్తే చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సిఉంటుందని, తల్లిదండ్రుల నుంచి పొందిన ఆస్తి హక్కులవిషయంలోనూ చట్టపరమైననిబంధనలు వర్తిస్తాయని వివరిం చారు.అనంతరం కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ నిర్వహించి, వారి మధ్య ఉన్న మనస్పర్ధలను పరిష్కరించి వృద్ధ దంపతులకు ఆహారం, నివాసం, అవసరమైన సంరక్షణ కల్పించేలా ఒప్పంద పత్రం రాయించారు.వృద్ధుల సంరక్షణ చట్టాన్నిసమర్థవంతంగా అమలు చేస్తూ వృద్ధుల కు అండగా నిలుస్తున్న రెవెన్యూ అధికారులు, ఆర్డీవోలకు సమాచార హక్కు వికాస సమితి తరఫున కృష్ణారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వృద్ధులు నిరాదరణకు గురైతే వారి హక్కుల పరిరక్షణకు సమాచార హక్కు వికాస సమితి అండగా ఉంటుందని ఆయన అన్నారు.వృద్ధులకు సహాయం అవసరమైనప్పుడు ప్రభుత్వం ఏర్పాటు చేసిన 14567 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.



---

# వెయ్యి రోజుల పాలన..
# ప్రజా సంక్షేమానికి చిరునామా

**నూతనకల్.. సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి):**

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి తెలిపారు.. బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 1000 రోజుల అయిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజాదారణ పొందుతుందని కొనియాడారు.. గత పాలకులు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో నిర్లక్ష్యం వహించారని దుయ్యబట్టారు.. రెండున్నర సంవత్సరాల్లోనే తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్నాడని కోనియాడారు.. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నకిరేకంటి వెంకన్న, మరు ప్రసాద్ రావు, బొడ్డుపల్లి అంజయ్య, పాల్వాయి సూరయ్య, ఎలిమినేటి కృష్ణప్రశాంత్, చురుకంటి చంద్రారెడ్డి, జటంగి గణేష్ యాదవ్, పాల్వాయి నాగరాజు, బంటు బద్రి, సామ ఉపేందర్, నకిరేకంటి రమేష్, శ్రీకాంత్, మధు తదితరులు పాల్గొన్నారు..



## అక్కమ్మ పార్థిక దేహానికి పూలమాలలు వేసిన- టిఆర్ఎస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కె. చాంద్

**రామన్నపేట సెప్టెంబర్ 2( ప్రజా జ్యోతి)**

రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు బోయపల్లి బిక్షం తల్లి బోయపల్లి అక్కమ్మ అకాల మరణం చెందిన విషయాన్ని తెలుసుకున్న టిఆర్ఎస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ ఎస్ కే చాంద్ బోయపల్లి బిక్షం కుటుంబ సభ్యులను పరామర్శించి అక్కమ్మమృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించినారు. అనంతరం మాట్లాడుతూ ఉద్యమకారుల కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని తెలిపినారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నోముల శంకర్ ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి. లింగయ్య ఎండి ఇమామ్ గద్దం యాదగిరి మురళి తదితరులు పాల్గొన్నారు.



## పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు

**నకిరేకల్, సెప్టెంబర్ 2 (ప్రజాజ్యోతి):** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ 55వ జన్మదినం సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని సంతోష్‌నగర్‌లో గల శ్రీ స్వయంభు కాళికామాత ఆలయంలో జనసేన నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈ నెల 12న నిర్వహించనున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా పార్లమెంట్ స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి మేకల సతీష్‌రెడ్డి కార్యకర్తలకు సూచించారు.కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షుడు నల్లగంటి విక్రమ్‌తో పాటు పవన్, అలువాల అందే శ్రీను, కమ్మంపాటి విజయ, మరోజు శారద, మేకల శివప్రకాష్, తారల శివ, చిట్టిమల్ల శ్రవణ్, చింతమల్ల వినోద్, కమ్మంపాటి శివ, చనగొని రేవంత్, నక్క నవీన్, ఇస్లావత్ ఉపేందర్, నక్క శివ, వంటెపాక సైదులు, దుప్పలపెల్లి వెంకన్న, అనిల్ తదితరులు పాల్గొన్నారు.





# వినాయక ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించాలి

- సోదరభావంతో వినాయక ఉత్సవాలు జరుపుకోవాలి..
- అధికారులు, శాంతి కమిటీ సభ్యులతో జిల్లా స్థాయి సమావేశం..
- ఉత్సవాల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి..
- జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ - వినాయక ఉత్సవాల నిర్వాహకులు పోలీసులకు సహకరించాలి..
- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్- మట్టి విగ్రహాలను ప్రోత్సహించాలి..
- మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి.

**నల్గొండ, సెప్టెంబర్ 2, (ప్రజా జ్యోతి):**



జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అందరూ కలిసిమెలిసి వినాయక ఉత్సవాలను శాంతియుతంగా, ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపు నిచ్చారు. బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో మాదిరిగానే ఈసారి కూడా ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని వర్గాల ప్రజలు, నిర్వాహకులు సహకరించాలని కోరారు. నిమజ్జన ప్రాంతాల్లో నీటి లభ్యతను ముందుగానే పరిశీలించి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, నీరు తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి మండపానికి విద్యుత్ అనుమతి తీసుకోవడంతో పాటు తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్, కేబుల్ వైర్లను సరిచేయాలని సూచించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ.. విగ్రహాల ప్రతిష్టాపన నుంచి నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు. ప్రతి వినాయక మండపాన్ని పోలీసుల వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. డీజేలకు అనుమతి లేదని, రాత్రి 10 గంటల వరకు మాత్రమే మైకులు వినియోగించుకోవాలని స్పష్టం చేశారు.మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. వినాయక ఉత్సవాల కోసం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. మండపాల వద్ద డస్ట్‌బిన్లు, బ్లీచింగ్ పౌడర్‌తో పాటు పారిశుధ్య చర్యలు చేపడతామన్నారు. డిప్యూటీ మేయర్ అమీర్ అలీ మాట్లాడుతూ.. ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. స్థానిక సంస్థల ఇన్‌చార్జి కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి మట్టి విగ్రహాలను ప్రోత్సహించాలని సూచించారు.శాంతి కమిటీ సభ్యులు కూడా నిమజ్జన ప్రాంతాల్లో నీటి లభ్యత, పారిశుధ్యం, విద్యుత్, రహదారులు, లైటింగ్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను కోరారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ వినాయక ఉత్సవాలను స్నేహపూర్వక వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు అందరూ సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు. సమావేశంలో డీఆర్ఓ దశరథ్, ఆర్డీవోలు, అదనపు ఎస్పీ రమేష్, డీఎస్పీలు, శాంతి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు

**పాలక వీడు, సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి ):**



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలు పాలకవీడు మండల కేంద్రమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాలకవీడు నందు బుధవారం రోజున ప్రారంభించారు. ఈ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాలకవీడు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జానపహాడ్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బొత్తలపాలెం, కేజీబీవీ పాలకవీడు విద్యార్థులు పాల్గొన్నారు. మొదటిరోజు బాలికల విభాగంలో కోకో, వాలీబాల్,కబడ్డీ పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ పోటీలను పాలకీడు మండల విద్యాధికారి కాటయ్య ఇంజమూరి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలతో విద్యార్థులలో పోటీ తత్వాన్ని పెంచడమే కాకుండా మానసిక, శారీరక ఆరోగ్యాలకు ఎంతో తోడ్పడతాయని పేర్కొన్నారు.జాన్ పహాడ్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండ లింగయ్య, బొత్తలపాలెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ సుభాషిని, వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులుపాల్గొనడం జరిగింది.

# వెదజల్లే పద్ధతిలో వరి సాగుతో.... అన్నీ లాభాలే...!

## పెట్టుబడి ఖర్చు, నీరు, సమయం ఆదా

## - కె వి కె శాస్త్రవేత్త సంధ్యారాణి






**మిర్యాలగూడ, సెప్టెంబర్ 02,( ప్రజాజ్యోతి ):**

వెదజల్లే పద్ధతిలో వరి సాగు చేయటం వలన అన్ని లాభాలే ఉంటాయని కంపాసాగర్ కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్త కే సంధ్యారాణి అన్నారు. మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్ గ్రామంలో బుధవారం ఆత్మ పొలంబడి ఫార్మ్ స్కూల్ ఆధ్వర్యంలో వెదజల్లే పద్ధతిలో వరి సాగు (డైరెక్ట్ సీడెడ్ రైస్) పై రైతులకు అవగాహన కార్యక్రమంనిర్వహించారు. నారుమడి పెంచి నాట్లు వేసే విధానం లేకుండా, నేరుగా ప్రధాన పొలంలోనే వరి విత్తనాలను వెదజల్లడం లేదా వరుసలలో విత్తడం వెదజల్లే పద్ధతిగా వ్యవసాయ శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ పద్ధతి ద్వారా కూలీల కొరతను అధిగమించడంతో పాటు, ఎకరాకు సాగు ఖర్చు గణనీయంగా తగ్గుతుందని, నీటి వినియోగం ఆదా అవుతుందని, నాట్ల ప్రక్రియలో సమయం ఆదా అవుతుందని వివరించారు. నేరుగా విత్తడం వల్ల మొక్కల వేర్లు నేలలోకి బలంగా చొచ్చుకుపోయి మొక్కలు బలంగా పెరుగుతాయని తెలిపారు. సాగు విధానం పొలాన్ని బాగా దున్ని, సమతలంగా చదును చేసి నీరు సమానంగా ఉండేలా భూమిని సిద్ధం చేసుకోవాలన్నారు . నాణ్యమైన విత్తనాలను విత్తన శుద్ధి చేసి, తగిన విధంగా నానబెట్టి మొలకలు వచ్చిన అనంతరం పొలంలో సమానంగా వెదజల్లాలి. లేదా డ్రమ్ సీడర్ ద్వారా వరుసలలో విత్తుకోవచ్చుఅన్నారు . పంటలో కలుపు నివారణకు సకాలంలో చర్యలు చేపట్టి, పంట అవసరాన్ని బట్టి నీటి తడులు అందించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం . రుషేంద్రమని,ఆత్మ చైర్మన్ బ్రహ్మానందరెడ్డి, బి టి ఎం గిరి, ఏ ఇ ఓ నాగయ్య,వృద్ధి ఇంపాక్ట్ సర్వీసెస్ ఎఫ్ ఓ బి. సైదులు,జె ఎఫ్ ఓ కవిత, రైతులు చాపల అబ్బులు,తదితరులు పాల్గొన్నారు.

---

# జిల్లా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కు ఘన నివాళులు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02(ప్రజా జ్యోతి):**



సూర్యాపేట జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ ఆధ్వర్యంలో దివంగత సీఎం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మహానేత వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు అంజద్ ఆలి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులుఎలిమినేటి అభినయ్  మాట్లాడుతూ దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేశారని అన్నారు.అందరికీ ఆరోగ్యం అందించాలనే  ఉద్దేశంతో ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టారని, 108 అంబులెన్స్ లు కూడా వైఎస్ఆర్ హయాంలోనే మొదలయ్యాయని అన్నారు.మాజీ మంత్రి ఆర్డీఆర్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సూర్యాపేట నియోజకవర్గంలో ఆరువేల  ఇందిరమ్మ ఇళ్లు కట్టించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని పేర్కొన్నారు.గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేద ప్రజలకు ఎటువంటి మేలు జరగలేదని విమర్శించారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వ్యవసాయాన్ని పండుగలా మార్చారని, సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చి,  రైతులకు ఉచిత కరెంటు అమలు చేశారని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చింతమల్ల రమేష్, బైరు వెంకన్న, తంగెళ్ల కరుణాకర్ రెడ్డి,  కౌన్సిలర్లు నాగుల వాసు, చిలుముల సునీల్ రెడ్డి, గుణగంటి సతీష్, ఫారుఖ్,రాపర్తి శ్రీనివాస్, బండారు వెంకన్న , అనంతుల యాదగిరి,  పంతంగి దశరథ , దివ్య,సాజిద్ , సత్యనారాయణ రెడ్డి,  పిడమర్తి శంకర్, నరేందర్ నాయుడు, యూత్ కాంగ్రెస్ నాయకులు సమీర్, అనిల్ , శివ , అశోక్ , పవన్, సుధీర్, వినయ్, మహేష్, లక్ష్మణ్, వంశీ, శివమణి, డి.శివ తదితరులు పాల్గొన్నారు.

---

# సొంత ఖర్చుతో లిఫ్ట్ మరమ్మతులు.. చెరువులకు జలకళ!

### - సొంత డబ్బులతో ఎల్-34 లిఫ్ట్ పంపుల పునరుద్ధరణ

### నీటిని విడుదల చేసిన సర్పంచ్ దున్న శ్రీనివాస్

**నడిగూడెం, సెప్టెంబర్ 2, ప్రజా జ్యోతి:**



ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్న శ్రీనివాస్ తన సొంత డబ్బులతో లిఫ్ట్ పంపులకు మరమ్మతులు చేయించి ఆదర్శంగా నిలిచారు. మండల పరిధిలోని సాగర్ ఎడమ కాలువకు చెందిన ఎల్-34 లిఫ్ట్ పంపులకు స్వయంగా ఖర్చు చేసి మరమ్మతులు చేయించిన అనంతరం బుధవారం నడిగూడెం బస్టాండ్, సారంగయ్య చెరువులకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ దున్న శ్రీనివాస్ మాట్లాడుతూ.. గ్రామంలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా చెరువులను నింపేందుకు నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. చెరువులు నిండితే గ్రామ ప్రజలకు తాగునీటి అవసరాలు తీరడంతో పాటు నీటి ఎద్దడి సమస్య లేకుండా ఉంటుందని అన్నారు. ప్రజల అవసరాల కోసం తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఏలుగూరి నాగరాజు, వార్డు సభ్యులు దున్న లింగయ్య, గుండు మహేందర్, కాసాని మాధవి, గోపీనాథ్, సరస్వతి, రాము, రైతు గుండు పాపయ్య, గ్రామ శాఖ యూత్ అధ్యక్షుడు పల్లపు గోపాల్, కాసాని శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మూడవ బెటాలియన్ ఎన్నికలో ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా మోతె మండల వాసి ఎన్నిక

మోతె సెప్టెంబర్ 2(ప్రజా జ్యోతి)

ఇబ్రహీంపట్నం లోజరిగిన 3 బెటాలియన్ ఎన్నికలలో ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ గా మోతె మండలము రాఘవపురం గ్రామ వాస్తవ్యులు అయిన 2018 పిసి 865 బ్యాచ్ కి చెందిన కొరిపెల్లి సతీష్ కుమార్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వారి ఎన్నిక పట్ల రాఘవపురం గ్రామ ప్రజలు, స్నేహితులు మిత్రులు శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తున్నారు తన సొంత గ్రామానికి మండలానికి పేరు తీసుకొచ్చిన సతీష్ కి అభినందనలు తెలియజేశారు.



## పేదల ఇండ్లలో వెలిగే దీపం వైయస్సార్..

నూతనకల్, సెప్టెంబర్ 2 (ప్రజాజ్యోతి)

దివంగత మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇమ్మారెడ్డి నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదలు, రైతుల సంక్షేమం కోసం వైఎస్సార్ ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన మహానేతగా ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్, పేదలకు ఆరోగ్యశ్రీ వంటి పథకాలతో ప్రజల జీవితాల్లో చెరగని ముద్ర వేశారని గుర్తు చేసుకున్నారు.. ఈ కార్యక్రమంలో సురేందర్, నాగాచారి, కరుణాకర్, సతీష్, తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు పాల్గొన్నారు.



# తాగునీటి సరఫరా మెరుగుకు చర్యలు

- ప్రధాన పైపులైన్లు,వాటర్ ట్యాంకుల పరిశీలన
- ఫ్లో మీటర్‌తో నీటి ప్రవాహాన్ని పరిశీలించిన చైర్‌పర్సన్ నివేదిత లక్షాధి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02(ప్రజా జ్యోతి):

పట్టణ ప్రజలకు తాగునీటి సరఫరాను మరింత మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి తెలిపారు.బుధవారం మున్సిపల్,మిషన్ భగీరథ అధికారులతో కలిసి పట్టణానికి నీటిని సరఫరా చేసే ప్రధాన



పైపులైన్లు,ఇండస్ట్రియల్ వాటర్ ట్యాంకులను ఆమె పరిశీలించారు. ఇమాంపేట నుంచి సూర్యాపేట పట్టణానికి వచ్చే ప్రధాన నీటి సరఫరా పైపులైన్‌లో నీటి ప్రవాహాన్ని ఫ్లో మీటర్ సహాయంతో అధికారులు,



ఇంజనీరింగ్ సిబ్బందితో కలిసి చైర్‌పర్సన్ పరిశీలించారు.ప్రధాన పైపులైన్లలో నీటి ప్రవాహం,సరఫరా సామర్థ్యం తదితర అంశాలను పరిశీలించి,పట్టణంలోని అన్ని ప్రాంతాలకు సమృద్ధిగా నీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.వేసవి కాలంతో పాటు భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని పట్టణ తాగునీటి సరఫరా వ్యవస్థను మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని నివేదిత లక్షాధి పేర్కొన్నారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నీటి సరఫరాపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు.పట్టణంలో తాగునీటి సరఫరాకు సంబంధించిన సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి,వాటికి సత్వర పరిష్కారం చూపేలా మున్సిపల్,మిషన్ భగీరథ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆమె ఆదేశించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సి.హెచ్.హన్మంత రెడ్డి,మిషన్ భగీరథ ఈఈ కరుణాకర్ రెడ్డి,మున్సిపల్ ఈఈ కిరణ్,డీఈ ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల విగ్రహాలను అవమానించడం సరికాదు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02(ప్రజా జ్యోతి):



మహనీయుల విగ్రహాలను అవమానించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు బొజ్జ పరశురాములు అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్డులో గల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి ఆదేశాల మేరకు సంత్ రవిదాస్ మహారాజ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంత్ రవిదాస్ మహారాజ్ వంటి మహనీయుల విగ్రహానికి నల్లరంగు పూయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని అన్నారు.మహనీయుల ఆశయాలను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, వారి విగ్రహాలను అవమానించడం ద్వారా సమాజంలో విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేయడం సరికాదన్నారు.రాజకీయంగా ఎన్ని విభేదాలు ఉన్నప్పటికీ మహనీయుల పట్ల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికీ ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి రాజకీయ పార్టీకి ఉందని, అయితే రాజకీయ విభేదాలను వ్యక్తిగత దాడులకు, అవమానకర చర్యలకు దారితీయడం మంచిది కాదని పేర్కొన్నారు.ఇటీవల బీజేపీ నాయకులు, కార్యకర్తలపై జరుగుతున్న దాడులను కూడా తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. రాజకీయ కక్షలకు తావులేకుండా శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. రవిదాస్ మహారాజ్ విగ్రహాన్ని అవమానించిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మన్మధ రెడ్డి, రుక్మారావు, పాండు రంగాచారి, దోసకాయల పణి నాయుడు, కందుల రమేష్, గుణగంటి పృథ్వి, బాలాజీ నాయక్, దరావత్ రవి, రామచందర్, జానకిరాములు, శివ, ఆఫీసర్ సెక్రెటరీ వర్మ నాయుడు, రోహిత్, కోడి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి..

## - జిల్లా అధికారులను ఆదేశించిన కలెక్టర్ బి. చంద్రశేఖర్
## - ఈనెల 5న నకిరేకల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన..
## - అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు..
## - బహిరంగ సభ, హెలిప్యాడ్ వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి..
## - అధికారులంతా సమన్వయంతో పనిచేయాలి..- జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్





**నల్గొండ సెప్టెంబర్ 2,(ప్రజా జ్యోతి):**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి ఈనెల 5న నకిరేకల్‌లో పర్యటించి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో సీఎం పర్యటన ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు.ముఖ్యమంత్రి హెలికాప్టర్ ద్వారా నకిరేకల్‌కు చేరుకుని ఏరియా ఆసుపత్రిని ప్రారంభించిన అనంతరం బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. సభా ప్రాంగణంలో స్టేజి, కుర్చీలు, తాగునీరు, టెంట్లు, మొబైల్ టాయిలెట్లు, విద్యుత్ సరఫరా, పోలీసు బందోబస్తు, పారిశుధ్య ఏర్పాట్లు చేయాలని సూచించారు. రోడ్లపై గుంతలను పూడ్చడంతో పాటు హెలిప్యాడ్ వద్ద పరిశుభ్రత, డబుల్ బారికేడింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.సీఎం పర్యటనలో ఎలాంటి లోపాలు లేకుండా సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. సమావేశంలో స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్‌రెడ్డి, డీఆర్వో దశరథ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై సర్పంచులు, వార్డు సభ్యులకు పోలీసుల అవగాహన





**కొండమల్లేపల్లి, సెప్టెంబర్02,(ప్రజాజ్యోతి):**

అలైవ్‌అరైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై కొండమల్లేపల్లి పట్టణంలోని స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో అవగాహన సదస్సు నిర్వహించారు. సీఐ నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని 27 గ్రామ పంచాయతీల సర్పంచులు, వార్డు సభ్యులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీఐ నవీన్‌కుమార్, కొండమల్లేపల్లి ఎస్ఐ అజ్మీరా రమేష్, గుడిపల్లి ఎస్ఐ నర్సింహులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఆయా గ్రామాల సర్పంచులు యువతకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి, నిబంధనలు పాటించేలా సూచించాలని కోరారు.ముఖ్యంగా మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వొద్దని ఎస్ఐ అజ్మీరా రమేష్ హెచ్చరించారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడితే వారి తల్లిదండ్రులను బాధ్యులుగా చేస్తూ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మూలమలుపుల వద్ద, రోడ్డు దాటే సమయంలో అప్రమత్తంగా ఉండి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.అనంతరం సదస్సుకు హాజరైన సర్పంచులు, వార్డు సభ్యులతో రోడ్డు భద్రతా నియమాలకు సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో నల్గొండ డీపీఆర్‌బీ ఏఎస్ఐ కేఎం రాజు, హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, సర్పంచులు కొర్ర బుజ్జి లక్ష్మణ్ నాయక్,కావటి వెంకటేష్, దీప్లాల్,శేఖర్, నేనావత్ కృష్ణ,సురేష్,కొడియాల వెంకటయ్య, బూడిద మల్లేష్‌యాదవ్, బొడిగ శంకర్‌గౌడ్, గంట మల్లేష్‌తో పాటు కొండమల్లేపల్లి, గుడిపల్లి పోలీస్‌స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన - మహానేత వైయస్సార్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02(ప్రజా జ్యోతి):**

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగించి, పేదలు, రైతుల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహానేత వైయస్సార్ అని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.బుధవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత మహానేత డా.వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్డులో గల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ఎస్ సాజిద్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదలు, రైతులు, మహిళలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం వైఎస్సార్ అందించిన సేవలను స్మరించుకున్నారు.ప్రజల కోసం జీవించిన మహానేత వైఎస్సార్ అని, ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన ప్రజానాయకుడని కొనియాడారు.వైఎస్సార్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఎన్నో సంవత్సరాలుగా సాజిద్ ఖాన్ వైయస్సార్ వీరాభిమానిగా, వైయస్సార్ జయంతి, వర్ధంతి సందర్భంగా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల సాజిద్ ఖాన్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అబ్దుల్ కరీం, కౌన్సిలర్లు బైరు శైలేందర్ గౌడ్, ఎలుగూరి ఇందిరా వీరయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చనగాని రాంబాబు గౌడ్, సీనియర్ నాయకులు లింగారెడ్డి, ఏలుగూరి రవి, పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు గౌస్, జాకీర్ ఇమ్రాన్, కత్తి వెంకన్న, ఫయాజ్, నకిరేకంటి సతీష్,కెకె, వేణు, కృష్ణ, అబ్బాస్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల గుండెల్లో వై ఎస్ ఆర్ చిరస్థాయిగా నిలిచి పోతాడు

### - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ - వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా మహానేతకు ఘన నివాళి

**దామరచర్ల, సెప్టెంబర్ 02, (ప్రజాజ్యోతి):**

తెలుగు ప్రజల హృదయాల్లో మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి చిరస్థాయిగా నిలిచిపోతారని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్ )అన్నారు. వైయస్సార్ 17వ వర్ధంతి సందర్భంగా దామరచర్ల మండలంలోని కొండ్రపోల్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్ పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం విశేష కృషి చేసిన మహానేత అని అన్నారు.ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయన్నారు.వైఎస్సార్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ప్రజల కోసం వైఎస్సార్ చూపిన సేవా మార్గాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# అన్ని వర్గాల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ప్రజాపాలన

### - కాంగ్రెస్ సంక్షేమ పాలనపై బీఆర్ఎస్ నిరసనలు హాస్యాస్పదం

### - వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02(ప్రజా జ్యోతి):**

రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదలు, రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తూ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని, అలాంటి పాలనపై బిఆర్ఎస్ నిరసనలు వ్యక్తం చేయడం హాస్యాస్పదంగా ఉందని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెయ్యి రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటి పారుదల పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్గం సంక్షేమ పాలన సాగిస్తున్నారని అన్నారు.25 లక్షలకు పైగా రైతు కుటుంబాలకు రెండు లక్షల వరకు రుణమాఫీ,ఉచిత విద్యుత్, రైతు సంక్షేమానికి 1.72 లక్షల కోట్లు ఖర్చు చేసినందుకు ప్రజా ప్రభుత్వం దిగిపోవాలా అని ప్రశ్నించారు.మహాలక్ష్మి పథకం ద్వారా రూ .12167 కోట్ల బస్సు చార్జీలు ఆదా కల్పించామని, గృహ జ్యోతి పథకం కింద 53 లక్షల పైగా కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించామని, 43 లక్షల కుటుంబాలకు 500 కే గ్యాస్ సిలిండర్లు ఇచ్చామని, మహిళా సంఘాలకు 60487 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు ఇచ్చి 1900ల కోట్ల వడ్డీ రాయితీ కల్పించామన్నారు. తొలి విడుతలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి,ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు అందజేస్తామని తెలిపారు.గ్రేటర్ సిటీలో ఇందిరమ్మ టవర్స్, లక్షమందికి ఇందిరమ్మ ఇండ్లు కల్పించామని గుర్తు చేశారు. 72వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయడంతో పాటు మరో 7437 పోలీసు ఉద్యోగాలకు నోటిఫికేషన్ కల్పించామని, 3.38 కోట్ల మందికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం అందించడంతో పాటు 15.46 లక్షల కొత్త రేషన్ కార్డులు తమ ప్రభుత్వం అందించినట్లు



తెలిపారు. 2.25 లక్షల మందికి పెన్షన్లు, 22 లక్షల మందికి పైగా విద్యార్థులకు రూ.720 కోట్లతో అల్పాహారం పోషకాహారం అందిస్తున్నారని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 518180 మంది నిరుపేద రోగులకు 2527 కోట్లు సాయం అందించామని, రిటైర్డ్ ఉద్యోగులకు వంద రోజుల్లో 6000 కోట్ల బకాయిలు చెల్లించామని, 2025-26లో ఐటి ఎగుమతులు రూ.3.97 లక్షల కోట్లు, 12.14 లక్షల ప్రత్యేక ఐటీ ఉద్యోగాలు కల్పించడంతో పాటు హైదరాబాదులో 355 గ్లోబల్ క్యాప్టబిలిటీ సెంటర్లను ఏర్పాటు చేసినందుకు ఈ ప్రజా ప్రభుత్వం దిగిపోవాలా అని ప్రశ్నించారు.కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రశ్నించే ముందు పదేండ్ల బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో ఏం చేశారో చెప్పాలన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ఏది చెప్పాలనుకున్న అసెంబ్లీకి వచ్చి చెప్పాలన్నారు.

# విజయానికి అడ్డదారులు ఉండవు.. నిరంతరం శ్రమించాలి

## - లక్ష్యంతో కృషి చేస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు
## - ఎ సోషల్ మీడియా ప్రభావంతో ఏకాగ్రత,లక్ష్యాలను కోల్పోతున్న యువత
## - అత్యాశతోనే సైబర్ మోసాలకు బలి - సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02(ప్రజా జ్యోతి):**

విజయానికి అడ్డదారులు ఉండవని, నిరంతర కృషి, సాధనతో లక్ష్య సాధనకు పట్టుదలతో ముందుకు సాగాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ విద్యార్థులకు సూచించారు.బుధవారం సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలెంల గ్రామ సమీపంలో ఉన్న సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలికల డిగ్రీ కళాశాలలో పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమంలో భాగంగా సామాజిక అంశాలు, సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎస్పీ నరసింహ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని,వాటి సాధనకు నిరంతరం శ్రమించాలని అన్నారు.క్రమశిక్షణ, పట్టుదలతో కృషి చేస్తే జీవితంలో మంచి విజయాలు సాధించవచ్చని తెలిపారు.సమాజానికి సేవ చేసే బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.సోషల్ మీడియా ప్రభావంతో యువత తమ ఏకాగ్రతను, లక్ష్యాలను కోల్పోతున్నారని ఎస్పీ అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, ఇంటర్నెట్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో దాని మంచి, చెడు ప్రభావాలను గుర్తించి సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సోషల్ మీడియాకు అతిగా ప్రభావితమై చెడు అలవాట్లకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు.

### అత్యాశతో సైబర్ మోసాలు

సైబర్ మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. గతంలో దొంగలు ఇళ్లకు లేదా దుకాణాలకు వెళ్లి దొంగతనాలకు పాల్పడేవారని, ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు ఎక్కడికీ వెళ్లకుండానే సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి మోసాలకు పాల్పడుతున్నారని వివరించారు.తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు, బహుమతులు, రుణాలు, ఆన్‌లైన్ ఉద్యోగాలు లేదా వ్యాపారాల పేరుతో ఆశ చూపడం, వివిధ కేసుల్లో అరెస్టు చేస్తామంటూ భయపెట్టడం వంటి పద్ధతుల్లో సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ, పాస్‌వర్డ్‌లు వంటి సమాచారాన్ని అపరిచితులకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వకూడదని సూచించారు.సైబర్ మోసాలపై విద్యార్థులు అవగాహన పెంచుకుని, తమ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, పరిసర ప్రజలకు కూడా అవగాహన కల్పించాలని ఎస్పీ కోరారు.

### మహిళల భద్రతకు ప్రత్యేక చర్యలు

మహిళలు,బాలికల భద్రతకు పోలీసు శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఎస్పీ తెలిపారు. పోలీస్ అక్క, షీ టీమ్స్, భరోసా కేంద్రం వంటి విభాగాల ద్వారా మహిళలు,బాలికలకు అవసరమైన సహాయాన్ని అందిస్తున్నామని చెప్పారు.ఎలాంటి సమస్య ఎదురైనా భయపడకుండా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్,రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి,షీ టీమ్స్ ఎస్సై నీలిమ,పోలీసు సిబ్బంది,కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

---

## మాదకద్రవ్యాల నిర్మూలనకు డీ-అడిక్షన్ కేంద్రం ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02(ప్రజా జ్యోతి):**

మాదకద్రవ్యాల వినియోగం తగ్గింపు కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నేషనల్ యాక్షన్ ప్లాన్ ఫర్ డ్రగ్ డిమాండ్ రిడక్షన్ (ఎన్ ఏ పి డి డి ఆర్) కార్యక్రమం కింద సూర్యాపేట జిల్లాలో 202627 సంవత్సరానికి డిస్ట్రిక్ట్ డీ-అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు ఆసక్తి, అర్హత కలిగిన స్వచ్ఛంద సంస్థల (ఎన్ జి ఓ ఎస్) నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి తెలిపారు.ఈ మేరకు సెప్టెంబర్ 2న జిల్లా సంక్షేమ అధికారి ఒక ప్రకటన విడుదల చేశారు. అర్హత కలిగిన సంస్థలు ఈ-అనుదాన్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఆన్‌లైన్ ద్వారానే ప్రతిపాదనలు స్వీకరించబడతాయని తెలిపారు.దరఖాస్తులు,అర్హత తదితర వివరాల కోసం సూర్యాపేట కలెక్టరేట్‌లోని మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయం, రూమ్ నంబర్ +-1, గ్రౌండ్ ఫ్లోర్‌లో అన్ని పని వేళల్లో సంప్రదించాలని సూచించారు.సూర్యాపేట జిల్లాలో ఏర్పాటు చేయనున్న డిస్ట్రిక్ట్ డీ-అడిక్షన్ సెంటర్‌కు సంబంధించిన ప్రతిపాదనలను ఆన్‌లైన్‌లో మాత్రమే సమర్పించాలని జిల్లా సంక్షేమ అధికారి కోరారు.

---

## క్రీడలు శారీరక, మానసిక వికాసాన్ని కలిగిస్తాయి

### - 80వ, ఎస్ జి ఎఫ్ ఐ క్రీడలు ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

**దామరచర్ల, సెప్టెంబర్ 02, (ప్రజాజ్యోతి):**





క్రీడలు విద్యార్థుల్లో మానసిక శారీరక వికాసాన్ని పెంపొందించడం తోపాటు ఆత్మవిశ్వాసాన్ని క్రమశిక్షణను అలవరుస్తాయని మిర్యాల ాగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. బుధవారం దామరచర్ల మండల కేంద్రంలోని స్థానిక శాంతినికేతన్ పాఠశాలలో నిర్వహిస్తున్న 80వ, ఎస్ జి ఎఫ్ ఐ అండర్ 14,17 క్రీడలను స్థానిక సర్పంచ్ బంటు రేణుక సిరి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రీడలలో పాల్గొని తమ సత్తాను చాటాలన్నారు. క్రీడల్లో చూపిన ప్రతిభ భవిష్యత్తులో ఉపయోగకరంగా మారుతుందన్నారు. కబడ్డీ, ఖో -ఖో, వాలిబాల్, అథ్లెటిక్స్ లలో జరిగిన పోటీలలో పలు పాఠశాలల విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కేతావత్ సైదా నాయక్, శాంతినికేతన్ ప్రిన్సిపాల్ సిస్టర్ లీమా, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పడిగపాటి కోటిరెడ్డి, ఎస్ జి ఎఫ్ మండల కన్వీనర్ పి. నాగలక్ష్మి, కో - కన్వీనర్ కే రామిరెడ్డి, ఎం సైదా నాయక్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ ట్రేడింగ్ మోజులో అప్పుల ఊబిలో పడి..

## - పెళ్లిళ్ల ఇళ్లే టార్గెట్- పగటిపూట తాళం వేసిన ఇళ్లలో వరుస దొంగతనాలు.. నిందితుడి అరెస్ట్

## - రూ.22.10 లక్షల విలువైన జువెలరీ,బంగారం, వెండి, నగదు, ద్విచక్ర వాహనం స్వాధీనం

**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 2( ప్రజా జ్యోతి):**

ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో భారీగా డబ్బులు కోల్పోయి అప్పులపాలైన ఓ యువకుడు, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆశతో వరుస దొంగతనాలకు పాల్పడుతూ పోలీసులకు చిక్కాడు. నల్గొండ జిల్లా వ్యాప్తంగా పగటిపూట తాళం వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడిన నిందితుడిని నార్కట్‌పల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి 12 తులాల బంగారు ఆభరణాలు, 16 తులాల వెండి వస్తువులు, రూ. 2.50 లక్షల నగదు, ద్విచక్ర వాహనం, ఇనుప కట్టర్ తదితరాలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఆస్తి మొత్తం విలువ సుమారు రూ. 22.10 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు.నల్గొండ డీఎస్పీ కె. శివరాం రెడ్డి వెల్లడించిన వివరాల ప్రకారం.. నార్కట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని జువ్విగూడెం గ్రామానికి చెందిన గోగు పద్మ కుటుంబ సభ్యులతో కలిసి 2026 ఆగస్టు 24న ఇంటికి తాళం వేసి బంధువుల ఇంట్లో జరిగిన నిశ్చితార్థానికి వెళ్లారు. మరుసటి రోజు సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చేసరికి ఇంటి తాళం విరగొట్టి ఉండటాన్ని గుర్తించారు. లోపలికి వెళ్లి చూడగా బీరువాను తెరిచి అందులో ఉన్న రెండు బంగారు ఉంగరాలు చోరీకి గురైనట్లు గుర్తించి నార్కట్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు మేరకు నార్కట్‌పల్లి ఎస్ఐ పి. విష్ణుమూర్తి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

### దర్యాప్తులో కీలక విషయాలు

దర్యాప్తులో నిందితుడిని అలుగుటెల్లి రాము జయరాంరెడ్డి, తండ్రి వెంకట్‌రెడ్డి, వయస్సు 29 సంవత్సరాలు, జువ్విగూడెం గ్రామం, నార్కట్‌పల్లి మండలం, నల్గొండ జిల్లా వాసిగా పోలీసులు గుర్తించారు. అతని వృత్తి సేల్స్ & మార్కెటింగ్ వర్క్‌గా పోలీసులు పేర్కొన్నారు.నిందితుడు ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో భారీ మొత్తంలో డబ్బులు కోల్పోయి అప్పులపాలైనట్లు విచారణలో వెల్లడైంది. కోల్పోయిన డబ్బును తిరిగి సంపాదించడంతో పాటు అప్పులు తీర్చుకుని తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో దొంగతనాల బాట పట్టినట్లు పోలీసులు తెలిపారు.

### పెళ్లిళ్లు, శుభకార్యాలే టార్గెట్

గ్రామాల్లో జరిగే పెళ్లిళ్లు, నిశ్చితార్థాలు, ఇతర శుభకార్యాలపై నిందితుడు ప్రత్యేకంగా నిఘా పెట్టేవాడు. కుటుంబ సభ్యులు పగటిపూట ఇళ్లకు తాళాలు వేసి శుభకార్యాలకు వెళ్లిన సమయంలో అలాంటి ఇళ్లను గుర్తించి, తాళాలు పగులగొట్టి నగలు, నగదు, వెండి వస్తువులను చోరీ చేసేవాడని పోలీసులు తెలిపారు.

వాహన తనిఖీల్లో పట్టుబడ్డ నిందితుడుజిల్లాలో వరుసగా దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు డీఎస్పీ కె. శివరాం రెడ్డి పర్యవేక్షణలో నార్కట్‌పల్లి సీఐ సురేష్, ఎస్ఐ పి. విష్ణుమూర్తి మరియు సిబ్బంది ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. 2026 సెప్టెంబర్ 2న ఉదయం 8 గంటలకు నార్కట్‌పల్లి గ్రామంలోని అమ్మనబోల్ ఎక్స్ రోడ్డు వద్ద పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా బైక్‌పై వెళ్తున్న వ్యక్తిని ఆపి తనిఖీ చేశారు. అతని వద్ద ఇనుప కట్టర్, బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు, నగదు లభించాయి. అనంతరం విచారణ చేయగా తాను చేసిన దొంగతనాలను నిందితుడు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు.

### 9 దొంగతనం కేసుల్లో నిందితుడి పాత్ర

నిందితుడు మొత్తం 9 దొంగతనం కేసులకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు.

### స్వాధీనం చేసుకున్న ఆస్తి

12 తులాల బంగారు ఆభరణాలు  విలువ సుమారు రూ. 19.20 లక్షలు
16 తులాల వెండి వస్తువులు  ఒక వెండి గ్లాసు, రెండు వెండి గిన్నెలు
రూ. 2.50 లక్షల నగదుటీవీఎస్ రైడర్  బైక్ (టీజీ03 బి 038)

### తాళాలు విరగగొట్టేందుకు ఉపయోగించిన ఇనుప కట్టర్

మొత్తం స్వాధీనం చేసుకున్న ఆస్తి విలువ సుమారు రూ. 22.10 లక్షలుగా పోలీసులు తెలిపారు.
ఈ కేసు దర్యాప్తులో నార్కట్‌పల్లి సీఐ సురేష్, ఎస్ఐ పి. విష్ణుమూర్తి, పోలీస్ కానిస్టేబుల్స్ సత్యనారాయణ, గిరిబాబులు కీలకంగా వ్యవహరించి నిందితుడిని అరెస్ట్ చేసి ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందిని డీఎస్పీ కె. శివరాం రెడ్డి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు.

# రైతులకు నిరంతర విద్యుత్ పంటలకు చివరి వరకు సాగునీరు

# - ఎమ్మెల్యే బాలు నాయక్

## - వర్షాలు లేకున్నా పంటలు ఎండిపోకుండా డిండి ప్రాజెక్టు నీటిని పొదుపుగా అందించాలి.

## - ఎక్కడా విద్యుత్ అంతరాయం కలగకూడదు ఇరిగేషన్, విద్యుత్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష





**దేవరకొండ, సెప్టెంబర్ 02,(ప్రజా జ్యోతి) :**

దేవరకొండ నియోజకవర్గంలోని రైతాంగానికి సాగునీరు, విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్థానిక ఎమ్మెల్యే  నేనావత్ బాలు నాయక్ ఆదేశించారు. బుధవారం దేవరకొండలో విద్యుత్, ఇరిగేషన్, పోలీస్ శాఖల ఉన్నతాధికారులతో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్  మాట్లాడుతూ.. ఈ ఏడాది సరైన సమయంలో ఆశించిన స్థాయిలో వర్షాలు లేకపోవడంతో నీటి లభ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న డిండి ప్రాజెక్టు నీటిని అత్యంత పొదుపుగా, ప్రణాళికాబద్ధంగా వినియోగించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సాగులో ఉన్న పంటలకు చివరి వరకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని, పంటలు ఎండిపోకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అలాగే రైతులు కూడా నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు.గ్రామాల్లో రైతులకు, ప్రజలకు ఎక్కడా విద్యుత్ అంతరాయం కలగకుండా నిరంతర సరఫరా అందించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో కొత్త విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. ఎక్కడైనా ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతే, కాలయాపన చేయకుండా వెంటనే మరమ్మతులు చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని స్పష్టం చేశారు.రైతులకు సాగునీరు, విద్యుత్ విషయంలో ఎలాంటి సమస్యలు రాకుండా ఇరిగేషన్, విద్యుత్, పోలీస్ శాఖలు నిరంతరం సమన్వయంతో వ్యవహరించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో విద్యుత్, ఇరిగేషన్, పోలీస్ శాఖల అధికారులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హామీలపై బీఆర్ఎస్ సమరభేరి..

## - వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ భగ్గుమంది..

## - వెయ్యి రోజులు గడిచినా.. హామీలకు మోక్షమెప్పుడు?

## - గడియారం సెంటర్‌లో భారీ నిరసన...హామీల చిట్టా విప్పిన బీఆర్ఎస్..

## - వందలాది బైక్‌లతో ర్యాలీ.. ఆర్టీసీ బస్సులో బాకీ కార్డుల పంపిణీ.






**నల్లగొండ, సెప్టెంబర్ 2, (ప్రజా జ్యోతి ):**

కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తిచేసుకున్నా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపిస్తూ నల్లగొండలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ నిరసన చేపట్టారు. గడియారం సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వందలాది బైక్‌లతో ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ తీరును నిరసించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు 'బాకీ కార్డులు' ప్రదర్శిస్తూ వినూత్నంగా నిరసన తెలిపారు. అనంతరం ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తూ ప్రయాణికులకు సైతం బాకీ కార్డులను పంపిణీ చేశారు.

### హామీల అమలులో ప్రభుత్వం విఫలం..

మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెయ్యి రోజులు పూర్తవుతున్నా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపించారు. మహిళలకు నెలకు రూ.2,500, కళ్యాణలక్ష్మిషాదీముబారక్ కింద తులం బంగారం, పెన్షన్ల పెంపు, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కూటీలు, రైతు భరోసా, రైతు రుణమాఫీ, రైతు కూలీలకు ఆర్థిక సాయం, నిరుద్యోగ భృతి, విద్యా భరోసా కార్డు, ఆటో కార్మికులకు ఆర్థిక సాయం వంటి హామీలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.రైతులు, మహిళలు, ఉద్యోగులు, కార్మికులు, యువత, విద్యార్థులు సహా వివిధ వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం జాప్యం చేస్తోందని విమర్శించారు. ప్రతిపక్షాల పట్ల ప్రభుత్వం నిరంకుశ వైఖరి అవలంబిస్తోందని, రాష్ట్రంలో అవినీతి పెరిగిందని ఆరోపిస్తూ ఈ అంశాలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

### ఎనిమిది రోజుల పాటు నిరసనలు..

ఎన్నికల హామీలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు సెప్టెంబర్ 2 నుంచి 8వ తేదీ వరకు రోజుకో వర్గానికి సంబంధించిన హామీలను ప్రస్తావిస్తూ నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు భూపాల్‌రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా గురువారం నియోజకవర్గంలోని అన్ని మండలాల రెవెన్యూ కార్యాలయాల ఎదుట రైతు సదస్సులు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చీరా పంకజ్ యాదవ్, మాజీ ఆర్వో మాలే శరణ్యరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి నిరంజన్‌వలి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కార్పొరేటర్లు మారగోని గణేష్, పెరిక యాదయ్య, పేర్ల అశోక్, కొందూరు ప్రవీణ్‌రెడ్డి, బాణావత్ దీప్లా, దొడ్డి రమేష్, గోపగోని స్వాతి రాజశేఖర్, మాజీ కౌన్సిలర్లు రావుల శ్రీనివాసరెడ్డి, కొందూరు సత్యనారాయణ, జమాల్ ఖాద్రి, దండంపెల్లి సత్తయ్య, పెరిక కరుణ్ జయరాజ్, కందుల లక్ష్మయ్య, బదుపుల శంకర్, తవిటి కృష్ణ, సుంకిరెడ్డి వెంకటరెడ్డి,మహిళా నాయకులు మామిడి పద్మ, కొండ్రస్వరూప, కొప్పోలు విమలమ్మ, మర్రి రేణుక, నర్రా నిర్మల, కంచర్ల విజయరెడ్డితో పాటు పలువురు నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, గ్రామశాఖలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

---

# బిఆర్ఎస్ నాయకుడు వడ్త్య రమేష్‌కు విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ ఆహ్వాన పత్రిక అందజేత



**దేవరకొండ, సెప్టెంబర్ 02, (ప్రజా జ్యోతి) :**

నల్గొండ జిల్లా పి.ఏ.పల్లి మండలం వద్దిపట్ల గ్రామంలో నిర్వహించనున్న శ్రీ ముత్యాలమ్మ, పోతురాజు విగ్రహ ప్రతిష్టాత్మక మహోత్సవ కార్యక్రమ ఆహ్వాన పత్రికను బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకుడు వడ్త్య రమేష్ కు గ్రామ దేవాలయ కమిటీ, భక్త బృందం సభ్యులు ఘనంగా అందజేశారు. ఈ సందర్భంగా వద్దిపట్ల గ్రామ దేవాలయ కమిటీ సభ్యులు దేవరకొండలో వడ్త్య రమేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, ఈ ప్రతిష్ఠాపన మహోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వద్దిపట్ల గ్రామ దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు మరియు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు ఒక కన్ను.. మిల్లర్ మరో కన్ను

## - బకాయిలు లేని మిల్లర్లను వేధించొద్దు...సీఎంఆర్ సమస్యలు పరిష్కరించాలి.
## - ఇన్వెక్షన్ల పేరుతో ఇబ్బందులు ఆపాలి..
## - 40 ఏళ్లుగా మారని మిల్లింగ్ చార్జీలు...
## - ప్రభుత్వానికి వ్యతిరేకం కాదు.. సమస్యల పరిష్కారమే మా లక్ష్యం..
## - నల్గొండ జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్.

**నల్లగొండ సెప్టెంబర్ 2,(ప్రజా జ్యోతి ):**

రైతు ఒక కన్ను అయితే రైస్ మిల్లర్ మరో కన్ను అని, రైతు, మిల్లర్ కలిసి నడిస్తేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతాయని నల్లగొండ జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులు అన్నారు. ప్రభుత్వానికి తాము పూర్తిగా సహకరిస్తున్నామని, బకాయిలు ఉన్న మిల్లులపై చర్యలు తీసుకోవడంలో తమకు అభ్యంతరం లేదని తెలిపారు. అయితే బకాయిలు లేని మిల్లర్లను ఇన్స్పెక్షన్ల పేరుతో వేధించవద్దని కోరారు.మిల్లర్ల సామర్థ్యానికి మించి ధాన్యం కేటాయింపులు చేయడంతో నిల్వల సమస్య ఏర్పడిందన్నారు. ప్రస్తుతం బాయిల్డ్ రైస్ నిల్వలు మిల్లుల్లో పేరుకుపోయి ఉండగా, ఆగస్టు 28 నుంచి బాయిల్డ్ రైస్ తీసుకోకుండా రా రైస్ మాత్రమే ఇవ్వాలని చెప్పడం వల్ల మిల్లులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. కనీసం వారం రోజుల ముందుగా సమాచారం ఇవ్వాలని కోరారు. రా రైస్ ఇవ్వడం ప్రస్తుత పరిస్థితుల్లో సాధ్యం కాదని, మిల్లుల్లోని ధాన్యాన్ని ప్రభుత్వమే తీసుకుని తమ ఖాతాల్లో జమ చేసుకోవాలని కలెక్టర్‌కు లేఖ ద్వారా విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు.సమస్య పరిష్కారం అయ్యే వరకు కొత్త ధాన్యం కేటాయింపులు నిలిపివేసి, 202627 వానాకాలం ధాన్యాన్ని ప్రభుత్వ గిడ్డంగుల్లో భద్రపరచాలని కోరారు. టెస్ట్ మిల్లింగ్ అనంతరం మాత్రమే ధాన్యం కేటాయించాలని సూచించారు. సార్టెక్స్‌లో నష్టాలు, ఖాళీ బస్తాల్లో ఖాప్రా పురుగు కారణంగా బియ్యం రిజెక్ట్ కావడం, పదేళ్లుగా ఖాళీ బస్తాల లెక్కలు తేలకపోవడం వంటి సమస్యలను పరిష్కరించాలని కోరారు. 40 ఏళ్లుగా మారని రూ.10, రూ.20 వర్కింగ్ చార్జీలను పెంచాలని, పెండింగ్‌లో ఉన్న వర్కింగ్, ట్రాన్స్‌పోర్ట్, డ్రేజీ, కస్టోడియన్ చార్జీలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సీఎంఆర్ ఆలస్యానికి 25 శాతం పెనాల్టీ, 12 శాతం వడ్డీ విధిస్తున్న ప్రభుత్వం మిల్లర్లకు చెల్లింపుల్లో ఆలస్యాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ఇతర రాష్ట్రాల్లో ఉన్న విధంగానే మిల్లింగ్ చార్జీలు చెల్లించాలని తెలిపారు.90 శాతం మంది మిల్లర్లను దొంగలు, దోపిడీదారులుగా ముద్ర వేయడం సరికాదని అన్నారు. ప్రభుత్వం, రైతులకు



వ్యతిరేకం కాదని, తమ సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతోనే విజ్ఞప్తి చేస్తున్నామని స్పష్టం చేశారు. రైతులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని, రైతు ఒక కన్ను.. రైస్ మిల్లర్ మరో కన్ను అని నల్లగొండ జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు.

# వైఎస్సార్ ఆశయాలే స్ఫూర్తిగా ముందుకు సాగాలి..

## - మాజీ జెడ్పిటిసి గుమ్మల మోహన్ రెడ్డి. - ఘనంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి..
## - వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసిన...కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు.

**నల్లగొండ, సెప్టెంబర్ 2,(ప్రజా జ్యోతి ):**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని నల్లగొండ పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో గల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.నల్లగొండ మాజీ జెడ్పీటీసీలు గుమ్మల మోహన్‌రెడ్డి, వంగూరి లక్ష్మయ్య, కార్పొరేటర్ ఇంతియాజ్, మాజీ కౌన్సిలర్ మందడి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కత్తుల కోటి, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి నాగరాజు, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు పాదం అనిల్ తదితరులు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఆయన చేపట్టిన పలు కార్యక్రమాలు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఖయ్యూం బేగ్, ఏదుళ్ల మధుసూదన్‌రెడ్డి, తాజుద్దీన్, పిల్లి యాదగిరి యాదవ్, బిక్షం గౌడ్, రామకృష్ణ, కోమటిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, చింత యాదగిరి, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

